RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

30.04.2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:281

# కాంగ్రెస్ పార్టీలో చేరిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు

హైదరాబాద్ ఏప్రిల్ 29

తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎఐసిసి ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో అమిత్ కాంగ్రెస్‌లో చేరారు. ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, డిసిసి అధ్యక్షుడు రోహిన్ రెడ్డితో కలిసి అమిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో తన



అమిత్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ ఆహ్వానించారు. బిఆర్ఎస్ సీనియర్ నేత, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సైతం గత కొంత కాలంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు. నల్లగొండలో గుత్తా సుఖేందర్–జగదీశ్ రెడ్డి మధ్య కోల్డ్ వారు నడుస్తోందని పార్టీ శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గుత్తా ఫ్యామిలీ కాంగ్రెస్ గూటికి వెళుతుందని ప్రచారం జరిగింది. ఇప్పుడు అమిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో అది నిజమైంది.

# దేశాభివృద్ధి కోసం ఆలోచించే ఏకైక పార్టీ బిజెపి

బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలింది

మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సరికాదు

**బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా**

కొత్తగూడెం భద్రాద్రి ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 29

దేశాభివృద్ధి కోసం ఆలోచించే ఏకైక పార్టీ బిజెపి అని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తెలిపారు. మోడీ నేతృత్వంలో బలమైన ప్రభుత్వం మూడో సారి ఏర్పాటు చేస్తామని, విపరీతమైన ఎండలో కూడా



బిజెపి సభకు తరలవచ్చిన ప్రజలను చూసి నడ్డా ఆశ్చర్యపోయారు. కొత్తగూడెంలో జరిగిన బిజెపి బహిరంగ సభలో నడ్డా మాట్లాడారు. కేంద్రం పదేళ్లుగా తెలంగాణకు అన్ని రకాలుగా సాయం చేశామని, తెలంగాణకు ఇచ్చే పన్నుల వాటా మూడు రెట్లు పెరిగిందని తెలియజేశారు. ఎంపి అభ్యర్థులు సీతారాం నాయక్, వినోద్ రావు గెలుపు ఖాయమన్నారు. అయోధ్యలో వందల ఏళ్ల రామమందిరం కలను మోడీ సాకారం చేశారని ప్రశంసించారు. మోడీ ప్రభుత్వం ఎంతో దైర్యంతో 370 ఆర్టికల్‌ను రద్దు చేసిందని నడ్డా కొనియాడారు.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అవినీతి రాజ్యమేలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను కూడా చూస్తున్నామని, మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం సరికాదని సూచించారు. ఆయా పార్టీల వారసుల కోసమే ఇండియా కూటమి ఏర్పాటు చేశారని, ఇండియా కూటమి నేతలు అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని, అనేక మంది కూటమి నేతలు అవినీతి చేసి జైళ్లకు వెళ్లారని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూతురు ఢిల్లీ మద్యం కేసు కుంభకోణంలో జైల్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సంఘవ్యతిరేక శుక్తులన్నీ విజృంభిస్తాయని, కాంగ్రెస్ హయాంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు, అవినీతి కనపడుతోందని నడ్డా విమర్శలు గుప్పించారు.

"గిరిజనుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థను మోడీ 11 వ స్థానం నుంచి ఐదో స్థానానికి తీసుకవచ్చారు, రెండేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతోంది. మా పాలనలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారు. మేడిన్ ఇండియా ఔషధాలు ప్రపంచ దేశాలకు వెళ్తున్నాయి. ఒకప్పుడు ఫోన్లన్నీ మేడిన్ చైనా, కొరియా, జపాన్ అని ఉండేవి. మేకిన్ ఇండియా పేరుతో భారత్‌లోనే ఫోన్లు తయారవుతున్నాయి. 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ ఇస్తున్నాం, మరో ఐదేళ్లు కొనసాగిస్తాం. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కటించి ఇచ్చాం, మరో మూడు కోట్ల ఇళ్లు కటిస్తాం. పిఎం మోడీ ఎప్పుడూ పేదలు రైతుల గురించే ఆలోచన చేస్తారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా 70 ఏళ్లు పైబడిన వారికీ చికిత్స అందించాం, భవిష్యత్తులో పైపులైను ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేస్తాం" అని జెపి నడ్డా తెలిపారు.

## బాబుకు ఓటు వేస్తే పథకాలు గోవిందా ప్రచార సభలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి

వార్తా 7 లో

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరావు , ప్రీతమ్.



శేరిలింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి : వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ,మిర్యాల పీతం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ లో సేవ చేస్తున్న తమకు గుర్తింపు లేదన్నారు ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి పాలన అందిస్తున్నారని అందుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని రానున్న ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపుకు తమ కృషి చేస్తామని శేర్లింగంపల్లి నియోజకవర్గం నుండి అధిక అత్యధిక మెజార్టీ అందించే విధంగా తమ కృషి చేస్తామని తెలిపారు

## సభ స్థలిని పరిశీలించిన డిసిసి అధ్యక్షుడు.

టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ వలసవాది,

డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్.





జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 29 మంగళవారం జరుగబోయే జన జాతర సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు తో పాటు ఆయన సభా స్థలిని,హెలిప్యాడ్ ను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మీడియాతో



మాట్లాడుతూ 60 వేలమందితో జమ్మికుంట లో జన జాతర సభ.వేసవి దృష్ట్యా అన్ని ఏర్పాట్లు చేశాం.హుజురాబాద్ నుండి జన జాతర సభను భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలోని మోడీ చేస్తున్న అవినీతి పాలనపై,50 రోజుల్లో ధరలను తగ్గిస్తానని చేయలేదు.ధరలు ఆకాశం పైకి పోయాయి.పెట్రోల్,డీజల్ నిత్యావసర వస్తువుల ధరలు అన్ని పైకి వెళ్ళాయి.మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి హయంలో 20 వేల కోట్ల రూపాయలను కొట్టేశారు. భారతదేశపు ఆస్తిని అదానికి అంటగట్టాడు.సీబీఐ,ఈడి,ఐటి దర్యాప్తు సంస్థలను దగ్గర పెట్టుకొని అడిస్తున్నాడు. ఎలక్ట్రో లోబాండ్ లను విడుదల చేయడం లేదు. అర్హులు కానీ వారు కూడా ఎన్నికల బాండ్ లను కొన్నారు. 20 కంపెనీ లు అలాగే ఉన్నాయి ఇదికాద అవినీతి. శరత్ చంద్ర లాంటి వాళ్ళు క్విడ్ ప్రో కో చేశారు.కప్పం కట్టందే కేసులు మాఫీ కాలేదు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది మోడీ మాట్లాడుతుంది. బిజేపి అభ్యర్థి బండికి చదువు లేదు ఏం లేదు పొద్దున్న లేస్తే దేవుడి పేరు తప్ప ఏం లేదు.మొన్నటి ఎన్నికల్లో ఒక నియంతను బొంద పెట్టారు.రేపు కేంద్రంలో కూడా ఇలాగే జరుగుతుంది.

కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు గురించి మాట్లాడిన కేటీఆర్, నువ్వు రాజకీయాలు కు రానప్పుడు చొప్పదండి నియోజక వర్గంలో కేసిఆర్ తో బి ఫాం వేసిన వ్యక్తి రాజేందర్ రావు.2009 లో కరీంనగర్ నుండి పోటీ చేసిన వ్యక్తి రాజేందర్ రావు,పరిచయం లేని వ్యక్తి అతను.కరీంనగర్ కు నువ్వు ఒక వలస వాది. హన్మకొండ నుండి వచ్చిన వినోద్ కుమార్ వలస వాది ని తెచ్చుకున్నారు.ఇక్కడే పుట్టి పెరిగిన వ్యక్తి రాజేందర్ రావు. సర్పంచ్ కూడా గెలవనోడు ఎంపీ గా పోటీ చేస్తున్నారు. అభ్యర్థులు దొరకని పరిస్థితి లో ఉంది బిఆర్ఎస్ పార్టీ.రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు పడవు.ఓట్ల కోసం దేవుని అక్షింతలు ఇంటి ఇంటికి పంపించారు.వారి మీద వారికే నమ్మకం లేక దేవుళ్ళను వాడుకుంటున్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన రఘురాం రెడ్డి



ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం) ఖమ్మం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డి సోమవారం కలిశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి ఖమ్మంలోని భట్టి క్యాంప్ కార్యాలయానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి.. శాలువా కప్పారు. ఈ సందర్భంగా భట్టి..రఘురాం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి..ప్రచార సరళిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గా ప్రసాద్ తదితరులు ఉన్నారు

# భారతీయ సినిమా పితామహులు ఫాల్కే

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గురించి భారత దేశములో తెలియని వారు ఉండరేమో. భారతీయ సినిమాకు గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే పురస్కారం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. భారతీయ సినిమాకు పితా మహునిగా భావించబడే ఫాల్కే జన్మదిన సందర్భంగా 1969లో ఈ పురస్కారం ఏర్పాటు చేయబడింది. అయితే ఫాల్కే గురించి మాత్రం చాలా మందికి తెలియదంటే ఆశ్చర్యం కలుగ మానదు. భారతీయ సినిమా పరిశ్రమ ప్రపంచం లోనే అతిపెద్ద పరిశ్రమలలో ఒకటి. ఎన్నో వేల కుటుంబాలకు జీవనాధారంగా ఉంటూ, కోట్ల ప్రజానీకానికి వినోదాన్ని, ఆటవిడుపునూ అందిస్తున్న సాధనం సినిమా.  భారత సినీ పరిశ్రమకు ఆద్యునిగా పేరు గాంచింది దాదాసాహెబ్ ఫాల్కే. ఆయన అసలు పేరు ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే. 1896లో ఆయన బొంబాయి లోని వాట్సన్ హోటల్‌లో ఏసుక్రీస్తు చరితం పై ప్రదర్శించ బడిన సినిమాను చూడటం జరిగింది. ఆ ప్రభావంతో ఆయన హైందవ దేవతలను చూపుతూ సినిమాలు తియ్యాలన్న సంకల్పానికి వచ్చారు. 1913లో అతను తీసిన రాజా హరిశ్చంద్ర సినిమాతో మొదలైన అయన సినీ జీవితం 19 సంవత్సరాలు సాగింది. సినీ నిర్మాతగా, దర్శకుడుగా, స్క్రీన్‌ప్లే - రచయితగా ఈ కాలంలో ఆయన 95 చిత్రాలను, 26 లఘు చిత్రాలను రూపొందించారు.

1870లో నాసిక్‌లోని త్రయం బకేశ్వర్‌లో 1870 ఏప్రిల్ 30 న ఫాల్కే జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్సులో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. ఆయనను ఆ వార్త బాగా ఆలోచింప జేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన ఆయనను కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించ బోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికం లోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు.ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగి పోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు, కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించే వారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఆ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేనికాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి, షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించే వారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి.

భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అంద జేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు.. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ ఆయన జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తి నిచ్చేవిగానే ఉన్నాయి. అయన పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, ఆయన జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచక పోవటం శోచనీయం.

# అభ్యుదయ కవి శ్రీ శ్రీ

ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగా లబ్ద ప్రతిష్టులైన శ్రీశ్రీ (ఏప్రిల్ 30, 1910 - జూన్ 15,  1983). విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ద కవిత్వాన్ని ధిక్కరించిన వారిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులుగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షులుగా, సినిమా పాటల రచయితగా ఆయన సుప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది, నాస్తికులు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందారు.  శ్రీశ్రీ పుట్టిన దినం గురించి, ఫిబ్రవరి 1, 1910 న జన్మించానని ఆయన విశ్వసిం చినా, పరిశోధకులు కొందరు 1910 ఏప్రిల్ 15న జన్మించారని పేర్కొన్నా, విశాఖపట్నం పురపాలక సంఘం వారు ఖరారు చేసిన తేదీనే  1910 ఏప్రిల్ 30 అని విరసం వారు స్పష్టీకరించారు.  శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఇతను ఇంటిపేరు శ్రీరంగంగా మారింది. ప్రాథమిక విద్యాభ్యాసం విశాఖపట్నంలో చేసారు. 1925లో ఎస్ ఎస్ ఎల్ సీ ఉత్తీర్ణుడు అయినారు. అదే సంవత్సరం వెంకట రమణమ్మను పెళ్ళి చేసుకున్నారు. 1931 లో మద్రాసు విశ్వ విద్యాలయంలో బియ్యే (జంతుశాస్త్రము) పూర్తి చేసారు.1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరారు.

1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుండి 1940 వరకు ఆయన రాసిన మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి మహాప్రస్థానం అనే పుస్తకంగా ప్రచురించారు. తెలుగు సాహిత్యపు దశనూ, దిశనూ మార్చిన పుస్తకం అది.1935లో విశాఖ లోని మిసెస్ ఎ వి ఎస్ కాలేజీలో  డిమాన్స్ ట్రేటర్ గా చేరారు. 1938లో మద్రాసు ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తరువాత ఆకాశవాణి, ఢిల్లీ లోను, మిలిటరీ లోను, నిజాము నవాబు వద్ద, ఆంధ్ర వాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు.  1947లో మద్రాసుకు తిరిగి వచ్చి అక్కడే స్థిరపడ్డారు. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిస్తూ మరిన్ని గొప్ప రచనలు చేసారు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాసారు. 1949లో ఒక బాలికను దత్తత తీసుకున్నారు. 1956లో సరోజను రెండవ భార్యగా వివాహమాడారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున శ్రీశ్రీ చురుగ్గా ప్రచారం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్లో ఒక ప్రచార సభలో, ఆయన ఆరోగ్యం దెబ్బతిని, కొన్ని నెలల పాటు ఆసుపత్రిలో ఉండవలసి వచ్చింది. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో, శ్రీశ్రీ, వావిలాల గోపాలకృష్ణయ్యతో కలిసి, ఖమ్మంలో సమైక్య వాదాన్ని వినిపిస్తూ ప్రదర్శన జరిపారు.

శ్రీ శ్రీ ఎన్నో పురస్కారాలు పొందారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి "రాజా లక్ష్మీ ఫౌండేషను" అవార్డు తదితరాలు. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసారు. 1970లో ఆయన షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగానే అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. 18 వ ఏట 1928 లో "ప్రభవ" అనే కావ్య సంపుటిని ప్రచురించారు. 1950 లో మహాప్రస్థానం కావ్యం మొదటిసారిగా ప్రచురితమైంది. మహాప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, బాటసారి, భిక్షువర్షీయసి మొదలైన కవితల సంపుటి అది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఈ కావ్యం అత్యున్నత స్థానంలో నిలిచి శ్రీశ్రీని మహాకవి చేసింది. తరువాత మరోప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను, చరమరాత్రి అనే కథల సంపుటిని, రేడియో నాటికలు రచించారు. తెలుగు వారిని ఉర్రూతలూగించిన ఎన్నో గొప్ప సినిమా పాటలను అయన రచించారు. అల్లూరి సీతా రామ రాజు సినిమాకు రాసిన "తెలుగు వీర లేవరా.." అనేది శ్రీశ్రీ రాసిన ఆణిముత్యాల్లో ఒకటి. రెండవ భార్య సరోజతో కలిసి సినిమాలకు మాటలు రాసారు. తెలుగులో మొట్టమొదటి డబ్బింగ్ సినిమా ఆహుతికి శ్రీ శ్రీ మాటలు పాటలు వ్రాశారు.

బి.విఠలాచార్యతో పరిచయం కలిగిగాక, అయన కన్నడలో తీసిన కన్యాదానం అనే సినిమాను తెలుగులో కూడా నిర్మించదలచి శ్రీశ్రీని రచయితగా నియమించుకున్నారు. శ్రీ శ్రీ మైసూరులో వుండి ఒక్కరోజులో 12 పాటలు వ్రాశారు. ఇది ప్రపంచ చలనచిత్ర లోకంలో ఒక రికార్డు! మనసున మనసై (డాక్టర్ చక్రవర్తి) హలో హలో ఓ అమ్మాయి (ఇద్దరు మిత్రులు) నా హృదయంలో నిదురించే చెలి (ఆరాధన) తెలుగువీర లేవరా (అల్లూరి సీతారామరాజు) పాడవోయి భారతీయుడా (వెలుగు నీడలు)  శ్రీ శ్రీ గీతాలలో కలికి తురాయిలు. తెలుగే మన జాతీయ భాష కావాలనేది తన అభిమతం అన్నారు. ఇది భాషా దురభిమానంతో అంటున్న మాటకాదని, తెలుగు భారతదేశం అంతకీ జాతీయభాష కాగల అర్హత గలదని జె.బి.యస్.హాల్డేన్ అన్నారని, సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత, అటు ఉత్తరాదివారికీ, ద్రావిడ భాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాది వారికీ, తెలుగు నేర్చుకోవడం చాలా సులభమని హాల్డేన్ పండితుని వాదనతో శ్రీ శ్రీ ఏకీభవిస్తున్నా నన్నారు.

# ప్రతిష్టాత్మకం ఫాల్కే పురస్కారం

సమకాలీన సమాజంలో సినిమా ఒక అత్యంత ప్రాముఖ్యత గల అంశం. అనాదిగా ప్రదర్శిత మౌతున్న కళారూపాలు, నాటకాలు, నృత్యాలు, కథాకాల క్షేపాలు, బొమ్మలాటలు, కవితలు వంటి ఎన్నో కళలను ఒకటిగా మేళవించి, ఒకే సమయంలో ప్రేక్షకుల ముందుంచగల అపూర్వ సృష్టి సినిమా.

ఇది పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం వల్లనే సాధ్యమయ్యింది. భారత దేశంలో చలన చిత్ర చరిత్రతో దాదా సాహెబ్ కు విడదీయరాని బంధం, అను బంధం ఉన్నాయి. 1904లో మొట్ట మొదటిసారి భారతదేశంలో "విదేశాలనుండి తెచ్చిన '%ఱట్టవ ాఱటవ శీట జష్ట్రతీఱర%' (క్రీస్తు జీవితం) అనే చిత్రాన్ని ఒక చేతితో త్రిప్పే ప్రొజెక్టర్‌పై చూపించారు. ఆ సినిమాను మళ్ళీ మళ్ళీ చూసిన దాదాసాహెబ్ ఫాల్కేలో స్వయంగా సినిమా తీయాలనే కోరిక బలపడింది. '%ూాదీజణ శీట జఱఅవఎశ్రీస్త్రతీఖజూష్ట్రఎ%' అనే పుస్తకాన్ని ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశాక, 1912లో ఇంగ్లాండు వెళ్ళి దాదాసాహెబ్ ఒక కెమెరాను (%ఔఱశ్రీశ్రీఖఎంశీఱ ఖఎవతీఖ%), ఇతర పరికారాలనూ కొని వాటిని ఉపయోగించడం నేర్చుకొన్నాడు. వాటితో ఆయన 1912లో తీసిన 'రాజా హరిశ్చంద్ర' భారతదేశపు మొదటి చలనచిత్రం. ఇది 1913 మే 17న విడుదల అయ్యింది. భారత దేశంలో చలన చిత్ర రంగం ఆవిష్కారానికి ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. అలా ఒక అంకిత స్వభావుడి అరుదైన కృషి, జిజ్ఞాసల ఫలితంగా భారత దేశంలో సినీ చరిత్ర ప్రారంభం అయింది. సంగీతం, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, మాజిక్, మౌల్డింగ్ వంటి అనేక రంగాలలో ఆరితేరిన ధుండిరాజ్ గోవింద్ ఫాల్కే భారతీయ చలనచిత్ర పితా మహుడు కాగలిగాడు.

దాదా సాహెబ్ ఫాల్కేగా గణుతికెక్కాడు. దాదాసాహెబ్ ఫాల్కే శతజయంతి సందర్భంగా 1969 లో దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. భారతీయ సినిమా రంగంలో గణనీయమైన సేవ చేసిన వారికి ప్రతి సంవత్సరం ఇచ్చే ప్రతిష్టాత్మక పురస్కారం అది. భారతీయ చిత్ర వికాసంలో ఎనలేని కృషి చేసి, అద్భుత ప్రతిభా పాటవాలను కనబరిచే అతి కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే లభించే గౌరవం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. ఒక సంవత్సరానికి సంబంధించిన పురస్కారం మరుసటి ఏడాది చివర్లో ఇచ్చే జాతీయ సినిమా అవార్డుల తోపాటు ఇస్తారు. నటీనటులు, సంగీత దర్శకులు, ఛాయాగ్రాహకులు, నేపథ గాయకులు, పాటల రచయితలు, దర్శకులు, నిర్మాతలు అలా  చలన చిత్రాభివృద్ధికై విశిష్టంగా కృషి చేసిన ఎవరైనా ఈ అవార్డుకు అర్హులే.  అంతటి విశిష్ట సేవ చేసిన చాలా అరుదైన వ్యక్తులు మాత్రమే పొందే బిరుదు ఈ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు. 1969లో మొట్టమొదటి సారిగా ప్రకటించిన ఈ పురస్కారాన్ని నటీమణి దేవికా రాణికి అంద చేశారు. ఆ తర్వాత కాలంలో పృథ్వీ రాజ్ కపూర్, రూబీ మేయర్స్, బి.యన్ సర్కార్ లాంటి వాళ్ళకు ఈ అవార్డ్ అందచేశారు.

కానీ మొట్టమొదటగా ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారు బియన్ రెడ్డిగా పిలవబడే బొమ్మిరెడ్డి నరసింహా రెడ్డి. తెలుగు వారే కాదు భారతదేశం గర్వించదగ్గ సినిమా లైన "మల్లీశ్వరి", "బంగారు పాప" లాంటి అత్యుత్తమ సినిమాలు రూపొందించిన బి.ఎన్.రెడ్డి సోదరుడైన మరో బి.ఎన్ రెడ్డి కూడా ఈ పురస్కారాన్ని పొందడం విశేషం.

బిఎన్ రెడ్డి లతో పాటు ఈ అవార్డు అందుకొన్న తెలుగు వారిలో పైడి జైరాజ్, ఎల్వీ ప్రసాద్, అక్కినేని నాగేశ్వరరావు, డి.రామా నాయుడు, కె. విశ్వనాథ్ ఉన్నారు. సత్యజిత్ రే, అదూర్ గోపాల కృష్ణన్, మృణాళ్ సేన్, శ్యాం బెనగల్, తపన్ సిన్హా, శాంతారాం, హృషికేష్ ముఖర్జీ లాంటి దర్శకులు, శివాజీ గణేశన్, దిలీప్ కుమార్, రాజ్ కుమార్ లాంటి నటులు, మన్నాడే, లతా మంగేష్కర్, ఆశా భోంస్లే లాంటి నేపథ్య గాయకులు ఈ అవార్డు గ్రహీతలుగా ఉన్నారు.1969లో నటి దేవికా రాణితో ప్రారంభించిబీ 1970లో  బి.ఎన్.సర్కార్, నిర్మాతబీ 1971లో  పృథ్వీరాజ్ కపూర్, నటుడుబీ1972లో పంకజ్ మల్లిక్, సంగీత దర్శకుడుబీ 1973లో సులోచనబీ1974లో   బి.ఎన్.రెడ్డి, దర్శక నిర్మాతబీ1975లో  ధీరేన్ గంగూలీ, నటుడుబీ1976లో  కానన్ దేవి, నటిబీ1977లో నితిన్ బోస్, దర్శకుడుబీ1978లో  ఆర్.సి.బోరల్, స్క్రీన్ ప్లేబీ1979లో  సోహ్రాబ్ మోడి, దర్శకనిర్మాతబీ 1980లో పైడి జైరాజ్, దర్శకుడు, నటుడుబీ 1981లో   నౌషాద్, సంగీత దర్శకుడుబీ 1982లో ఎల్.వి.ప్రసాద్, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1983లో  దుర్గా ఖోటే, నటిబీ 1984లో సత్యజిత్ రే, దర్శకుడుబీ 1985లో  వి.శాంతారాం, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 1986లో -  బి.నాగిరెడ్డి, నిర్మాతబీ1987లో  రాజ్ కపూర్, నటుడు, దర్శకుడుబీ1988లో అశోక్ కుమార్, నటుడుబీ1989లో లతా మంగేష్కర్, గాయనిబీ 1990లో - అక్కినేనినాగేశ్వర రావు, నటుడుబీ 1991లో భాల్జీ ఫెండార్కర్, గాయకుడు, సంగీత దర్శకుడుబీ1992లో భూపేన్ హజారికా, గాయకుడు, సంగీత దర్శకుడుబీ 1993లో మజ్రూహ్ సుల్తాన్‌పురి, పాటల రచయితబీ1994లో  దిలీప్ కుమార్, నటుడు, గాయకుడుబీ 1995లో రాజ్ కుమార్, నటుడు, గాయకుడుబీ1996లో శివాజీ గణేశన్, నటుడుబీ 1997లో  ప్రదీప్, పాటల రచయితబీ1998లో  బి.ఆర్.చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ 1999లో హృషీకేష్ ముఖర్జీ, దర్శకుడుబీ 2000 లోఆషా భోంస్లే, గాయనిబీ2001లో యష్ చోప్రా, దర్శకుడు, నిర్మాతబీ2002లో   దేవానంద్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2003లో   మృణాల్ సేన్, దర్శకుడుబీ2004లో అదూర్ గోపాలక్రిష్ణన్, దర్శకుడుబీ 2005లో  శ్యాం బెనగళ్, దర్శకుడుబీ 2006లో  తపన్ సిన్హా, దర్శకుడుబీ 2007లో  మన్నా డే, గాయకుడుబీ 2008లో  వి.కె.మూర్తి, ఛాయా గ్రాహకుడుబీ 2009లో డి.రామానాయుడు, దర్శకుడు, నిర్మాత, నటుడుబీ 2010లో కైలాసం బాలచందర్, దర్శకుడుబీ 2011లో సౌమిత్ర చటర్జీ, నటుడుబీ 2012లో ప్రాణ్, నటుడుబీ 2013లో గుల్జార్, నటుడుబీ 2014లో శశికపూర్, నటుడుబీ 2015లో మనోజ్ కుమార్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2016లో కె.విశ్వనాథ్, నటుడు, దర్శకుడు, నిర్మాతబీ 2017లో వినోద్ ఖన్నాబీ2018లో అమితాబ్ బచ్చన్‌బీ 2019లో రజనీకాంత్, 2020లో ఆశా పరేఖ్, 2021లో రజనీకాంత్, 2022లో వహీదా రెహమాన్,  2023లో రేఖ, 2024లో షా రుఖ్ ఖాన్  లకు లభించాయి.

# జూన్ 2 తర్వాత హైదరాబాద్.. యూటీ..?

## కలకలం రేపుతున్న కేటీఆర్ కామెంట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 29జూన్ 2 తరువాత హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌ను కాపాడుకోవాలన్నా, రాజ్యాంగాన్ని మార్చకుండా అడ్డుకోవాలన్న శక్తి బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కరీంనగర్ జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని కేటీఆర్ ప్రసంగించారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలవటం ఖాయమేనని, బండి సంజయ్ షెడ్ కు పోవటం ఖాయమే కదా? అన్నారు. నిన్న మొన్నటి దాకా గౌరవమిచ్చిన పోలీసులు ఇప్పుడు తోక జాడిస్తున్నారంటూ మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు 10-12 సీట్లు రావాలి. అప్పుడు మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారు. కరీంనగర్ ను అభివృద్ధి చేసేందుకు గంగుల కమలాకర్ కష్టపడ్డారు. ఆయనకు 3 వేల మెజార్టీ రావటం బాధగా అనిపించింది. బీజేపోళ్లు 10 మంది కూడా ఉండరని, కానీ మనం వార్డుకు 3 వందల మంది వరకు ఉంటాం అయినా ఒకరి పేరు చెబితే ఒక్కరికి కోపం వస్తుంది, అలా ఉండొద్దని సూచించారు. మనకు ఒక్క సీటు రాదంటున్నాడు రేవంత్ రెడ్డి. మనం 2 సీట్లు గెలిస్తే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రాజీనామా చేస్తానని అంటాడు. ఇక్కడ వినోదన్న గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంట అని బండి అంటున్నాడు. వినోదన్నను గెలిపించి బండి రాజకీయ సన్యాసం తీసుకునేలా చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. 'సిరిసిల్ల, హుజురాబాద్ మంచిగనే ఉన్నాయి. కరీంనగర్, మానకొండూరు, చొప్పదండిలో కూడా బలంగా ఉండాలి. బడా భాయ్ హామీలు ఇచ్చి మోసం చేస్తే... ఇటు చోటా భాయ్ కూడా నోటికి వచ్చినట్లు చెప్పి మోసం చేసిండు. గీతా భవన్ చౌరస్తాలో నిలబడితే కాంగ్రెస్ క్యాండిడేట్ ను ఒక్కడన్న గుర్తుపడుతాడా? జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి గారిని కాదని ఎవరో ముక్కు మొఖం తెలియని వ్యక్తిని నిలబెట్టిన్రు. ఇది మ్యాచ్ ఫిక్సింగ్ కదా ? బండి సంజయ్ ని గెలిపించేందుకు రేవంత్, బండి సంజయ్ ఒక్కటయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటని కొందరు అంటరు. అసలు బీజేపీ తీస్ మార్ ఖాన్లను ఓడగొట్టిందెవరు? బీజేపీతో మనకు అండర్ స్టాండింగ్ ఉంటే కవిత జైల్లో ఉంటదా? 2014, 2019 లో బీజేపీ హవాను అడ్డుకున్నది కేసీఆర్ కాదా?' అని కేటీఆర్ ప్రశ్నించారు.మల్కాజ్ గిరి, చేవేళ్ల, కరీంనగర్, నిజామాబాద్ లాంటి ప్రాంతాల్లో బీజేపీ కోసం కాంగ్రెస్ దమ్మీ అభ్యర్థులను పెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. బండి సంజయ్ కి సబ్జెక్ట్ లేదని, బాష కూడా సరిగ్గా రాదు. కేవలం తెలిసిందల్లా జై శ్రీరామ్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. జడ్పీ మీటింగ్ లకు రాడు. లోక్ సభలో ప్రశ్నలు అడగడు. మనం కూడా జై తెలంగాణ, జై శ్రీరాం, జై భారత్ అందామని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. 'రాముడు కూడా రాజధర్మం పాటించాలని చెప్పిండు. కరీంనగర్ ప్రాంతానికి బండి సంజయ్ ఏం పని చేసిండు. కరీంనగర్ కు రూపాయి తేలేదు. ఒక్క శిలాఫలకం వేయలేదు. దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీని ఓడిస్తే దేవుళ్లు కూడా సంతోషిస్తారని వ్యాఖ్యానించారు. దేవుడి పేరుతో రాజకీయాలు చేసే వాళ్లకు బుద్ధి చెప్దాం. గాలి తిరుగుడు తిరిగే బండి సంజయ్ కు గుణపాఠం చెప్పాలె. రాహుల్ గాంధీ ప్రధాని మోదీని చౌకి దార్ చోర్ అంటే రేవంత్ రెడ్డి మాత్రం బడే భాయ్ అంటాడు. చోట భాయ్ కచ్చితంగా లోక్ సభ ఎన్నికల తర్వాత బీజేపీలో చేరతాడని' కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# టీడీపీ కంచుకోటలో ప్రచార జోరు...

గుంటూరు గళ్ళ మాధవిటీడీపీ పశ్చిమ అభ్యర్థిని హాట్ కామెంట్స్
గుంటూరు పశ్చిమ కంచుకోటలో వుండే సమాజం గెలవాలంటే టీడీపీ బీజేపీ జనసేన కూటమి అభ్యర్థులును గెలిపించండి. జగన్ మోహన్ రెడ్డి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో జరజాగ్రత్త అని టీడీపీ అభ్యర్థి గళ్ల మాధవి అన్నారు. సామాన్య మహిళను రాజకీయంగా ముందుకు తెచ్చిన వ్యక్తి చంద్రబాబు అందుకు సాక్షం ఈ గళ్ళ మాధవి. పేదల స్థలాల కోసం చంద్రబాబు తెచ్చిన141జీవో రద్దు చేసిన జగన్ మోహన్ రెడ్డిని తరిమి తరిమి కొట్టండి. టీడీపీ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ కి పట్టుగొమ్మగా నిలిచింది. కష్టకాలంలో టీడీపీ ఈ నియోజకవర్గ పరిధిలో ప్రజలు గెలిపించారు... మీపై నాకు నమ్మకం ఉంది. ఏపీని దేశంలోనే తలమానికంగా ఉన్న రాష్ట్రంగా ఉంచడానికి చంద్రబాబు మనకోసం వచ్చారు. అమరావతి ని నాశనం చేస్తే మహిళా శక్తిని వైసీపీ ప్రభుత్వ నికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఎప్పత్తిదాకా జరిగిన ఎన్నికలు వేరు రేపు జరగబోయే ఎన్నికలు వేరు. స్థానిక ప్రజలు స్వేచ్ఛ లేకుండా చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్,రాబోయే ఎన్నికల్లో నిబద్ధత కలిగిన నాయుడుని ఎన్నుకోండి. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి టీడీపీ బీజేపీ జనసేన కూటమిని గెలిపించి అభివృద్ధి కి సహకరించాలని కోరారు. గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన మనం ఒక విషయాన్ని గుర్తించాలి ఏమిటంటే ముఖ్యమంత్రి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే భయంకరమైన చట్టాన్ని తెచ్చి మన ఆస్తులను సైతం దోచుకోవడానికి సిద్ధంగా వున్నాడు జర జాగ్రత్త అని అన్నారు.

# తిరుపతి లో శృతి మించిన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం

తిరుపతి తిరుపతిలో ఎన్నికల ప్రచారం హద్దులు దాటుతోంది. వైసీపీ... జనసేన మధ్యన రెండు రోజులు గా ఒకరిపై ఒకరు భౌతిక దాడులకు దిగారు. జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు పై తిరుపతి ఎమ్మెల్యే భూమన్ కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. చిత్తూరు రౌడీ రాజ్యాన్ని పవిత్రమైన తిరుపతికి తీసుకురాకండి.తిరుపతి పవిత్రమైన పుణ్యక్షేత్రం.. ఇక్కడి ప్రజలు ప్రశాంతతను కోరుకుంటారు గత రెండు రోజులుగా తిరుపతిలో చిత్తూరు నుంచి వచ్చిన అల్లరి మూకలతో ప్రజలు భయపడుతున్నారు. జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులు చిత్తూరు రౌడీయిజాన్ని తిరుపతిలో చూపించాలనుకుంటున్నారని భూమన అన్నారు.

# మే 6 వరకు యువగళం...

ఒంగోలు, ఏప్రిల్ 29
తెలుగుదేశం యువనేత జనరల్ సెక్రటరీ నారా లోకేశ్( మరోసారి యువగళం యాత్ర చేపట్టనున్నారు. గతంలో కుప్పంనుంచి విశాఖ వరకు యువగళం పాదయాత్ర ద్వారా శ్రేణుల్లో నూతనోత్తేజం నింపిన లోకేశ్... ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో మిగిలిన ప్రాంతాలను చుట్టిరానున్నారు. ఏప్రిల్ 30 న ఒంగోలు నుంచి మలివిడత యువగళం( యాత్ర ప్రారంభించి మే 6న ముగించనున్నారు...
తెలుగుదేశం శ్రేణులు ఎన్నికలకు సిద్ధమయ్యేలా వారిలో ఉత్తేజం నింపిన లోకేశ్ యువగళం యాత్ర తిరిగి ప్రారంభం కానుంది. మరోసారి ప్రజా క్షేత్రంలోకి దిగి ప్రజల మద్దతు కోసం ఆయన ప్రయత్నం చేయనున్నారు. ఇప్పటికే తెలుగుదేశంఅధినేత చంద్రబాబు విరామం లేకుండా కూటమి నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా...లోకేశ్ కేవలం తన నియోజకవర్గం మంగళగిరి(కే పరిమితమయ్యారు. అపార్ట్‌మెంట్ వాసులను కలిసి ఓట్లు అభ్యర్థించడంతోపాటు...నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఓటర్లతో మమేకమయ్యారు. ఆయన భార్య బ్రాహ్మణీ సైతం మహిళా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే గతంలో లోకేశ్ పాదయాత్ర చేయని ప్రాంతాల నుంచి పెద్దఎత్తున నేతల నుంచి ఒత్తిడి వస్తుండటంతో తిరిగి ఆయా ప్రాంతాల్లో మరోసారి లోకేశ్ పర్యటించనున్నారు. ఏప్రిల్ 30 నుంచి యువగళం యాత్రలో పాల్గొననున్నారు. రేపు(మంగళవారం) ఒంగోలు( నుంచి యువగళం యాత్ర ప్రారంభం కానుంది. ఎన్నికలకు యువతను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా మే 6 వరకు ఆయన పర్యటనలు సాగనున్నాయి. రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. ఏప్రిల్ 30 ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, మే 4 నంద్యాల, 5 వ తేదీ చిత్తూరు, 6 వ తేదీ ఏలూరు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పర్యటించనున్నారు.గతంలో లోకేశ్ పాదయాత్ర ద్వారా గ్రామాలను చుట్టివచ్చారు. కుప్పం నుంచి అట్టహాసంగా ప్రారంభమైన ఆయన పాదయాత్ర అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఇచ్ఛాపురం వరకు సాగాల్సి ఉండగా...చంద్రబాబు అరెస్ట్, బెయిల్ వ్యవహారంతో దాదాపు 2 నెలలకుపైగా పాదయాత్రకు లోకేశ్ విరామం ఇవ్వాల్సి వచ్చింది. ఆ తర్వాత ఎక్కడైతే పాదయాత్ర నిలుపుదల చేశారో అక్కడి నుంచి తిరిగి ప్రారంభించినా...సమయం తక్కువగా ఉండటంతో కుదించి విశా వరకే పరిమితం చేశారు. ఆ తర్వాత శంఖారావం పేరిట బహిరంగ సభల్లో పాల్గొన్నారు. సొంత నియోజకవర్గం మంగళగిరిలో ప్రచారం నిర్వహించాల్సి ఉండటంతో శంఖారావం సభలకు ముగింపు పలికి...సొంత నియోజకవర్గంపై దృష్టిసారించారు. అప్పటి నుంచి తీరిక లేకుండా నియోజకవర్గ ప్రజలను కలుస్తూ ప్రచారం నిర్వహించిన లోకేశ్(..ఇప్పుడు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా నేతల నుంచి వస్తున్న ఒత్తిడి కారణంగా వారం రోజుల పాటు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. గతంలో పర్యటించిన ప్రాంతాల్లో కాకుండా వేరే నియోజకవర్గాల్లో ఆయన పర్యటన సాగనుంది. లోకేశ్ యాత్రతో మరోసారి యువతనో జోష్‌రానుందని...అది తమ గెలుపునకు ఎంతో ఉపయోగపడనుందని తెలుగుదేశం అభ్యర్థులు భావిస్తున్నారు. అలాగే ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు యువతతో లోకేష్ ప్రత్యేకంగా ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించి...వారి సమస్యలు అడిగి తెలుసుకోనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20 లక్షల మందికి ఉద్యోగాల కల్పన, మెగా డీఎస్సీ నిర్వహణ, నిరుద్యోగ యువతకు భృతి తదితర హామీలపై వారికి అవగాహన కల్పించనున్నారు.మరోవైపు చంద్రబాబు విశ్రాంతి లేకుండా ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. కూటమి నేతలు పవన్‌కల్యాణ్‌తోకలిసి ఉమ్మడి బహిరంగ సభలకు హాజరవుతున్నారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటన ఖరారుకావడంతో ఆయనతో కలిసి ఔఅం బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎన్నికలకు మరో 15 రోజులే సమయం ఉండటంతో నేతలంతా తీరికలేకుండా రోడ్‌షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు.

# ఏకంగా 6 ఉద్యోగాలకు ఎంపికైన సంజయ్

## సంజయ్ ను పలువురు అభినందనలు



జగిత్యాల,
జిల్లాకు చెందిన సరస్వతి పుత్రుడు 6 ఉద్యోగాలకు ఎంపికయ్యారు.
జగిత్యాల జిల్లా బిరుపూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన బెత్తెపు సంజయ్ చిన్నప్పటినుండి విద్యపై మక్కువ పెంచుకుని ఉన్నత చదువులపై దృష్టి పెడుతూనే అందివచ్చిన అవకాశాలను వధులుకోకుండా రాత్రింభవళ్ళు కష్టపడి చదివాడు.
పేద కుటంబంలో లక్ష్మి, మల్లయ్య పుత్రునిగా సంజయ్ జన్మించి ఇటీవల కష్టపడి చదివి 6 ప్రభుత్వ ఉద్యోగాలకు
ఎంపికయ్యాడు.రైల్వే, ఆబ్కారీ శాఖ, టి ఎస్ పి ఎస్ సి, టౌన్ ప్లానింగ్, అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు. సంజయ్ ను ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, జగిత్యాల సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్, పొన్నం లావణ్య, తదితరులు అభినందించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న తెలుగుదేశం..

## వైసిపిని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరికలు

ముమ్మిడివరం
ముమ్మిడివరం మండలం కమిని పంచాయితీ పరిధిలోని సలాదివారి పాలెం, పొట్టితిప్ప గ్రామాలలో కూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. బుచ్చిబాబుకు ప్రజలు అడుగడుగనా ఘనస్వాగతం పలికారు. మహిళల ఆయనపై పూలవర్షం కురిపించి, మంగళ హారతులతో నీరాజనం పలికారు.ఈ సందర్భంగా సలాది వెంకట స్వామి, చిన్నం మురళి నాయకత్వంలో తాడి నరసింహారావు, తాడి జానికీరామ్ ఆధ్వర్యంలో బుచి బాబు, గుద్దటి జమి, గోదశి పుండేరీష్ సమక్షంలో సలాదివారిపాలెం, పొట్టితిప్ప గ్రామాలకు చెందిన సుమారు వంద కుటుంబాలు వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు...

# పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి
మండలంలోని నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కల మద్దికుంట, కాసులపల్లి, పాలితం, గోపయ్యపల్లి గ్రామాలలో సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారంటీ పథకాలను చిత్త శు ద్ధితో అమలు చేస్తుందో ఈ పార్లమెంటు ఎన్నికల లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మన కోసం 5 న్యాయ గ్యారంటీలు అయిన రైతులందరికీ కనీస మద్దతు ధర , ఉపాది హామీ కూలీలకు రోజుకు రూ. 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా లక్ష రూపాయలు, రూ. 25 లక్షల వరకు క్యాష్ లెస్ వైద్య సాయం అందేలా హెల్త్ స్కీం, నిరుద్యోగులకు 30 లక్షల ఉద్యగాల కల్పన అనే పథకాలను ప్రవేశపెట్టారని వాటిని కూడా కేంద్రంలో మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తప్పకుండా అమలు చేస్తుందన్నారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో, అధిక ధరలు, నిరుద్యోగంతో ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో, పార్లమెంటు పరిధిలో గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరిని కోరారు. మళ్ళీ తిరిగి సంతోష వంతమైన ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మే 13 న హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, వారి నాయకులు ఇసుక, మట్టి మాఫీయా చేసి ప్రజా సంపదను, రైతులను తాలు పేరిట అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు. కానీ మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తరుగు పేరిట నిలువు దోపిడీ అనేది లేకుండా, వడ్ల కటింగ్ లేకుండా రైతులందరికీ మేలు చేశామని ఈ సందర్భంగా తెలియజేశారు. బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీల వారికి ప్రజలందరూ ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వచ్చిన డబ్బులు ఎగోలపు మల్లేశంకు అందజేసిన నేచర్ యూత్ క్లబ్ అసోసియేషన్





రామడుగు
రామడుగు మండలం గోపాలరావు పేటకు చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారు ఎగోలపు మల్లేశం భారతమ్మకు మెరుగైన చికిత్స కొరకు నేచర్ యూత్ అసోసియేషన్ గోపాల్ రావు పేట వారు దాతల సహకారంతో నాలుగు లక్షల నాలుగువేల260 రూపాయలు జమ చేసి గాయపడిన ఎగోలపు మల్లేశం వారి తమ్ముడు ఎగోలపు కొమురయ్యకు సోమవారం నేచర్ యూత్ అసోసియేషన్ చేతులమీదుగా ఎగోలపు కొమురయ్యకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారాపు పరశు రామ్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యక్షులు గడ్డం రత్నాకర్ యూత్ క్లబ్ సభ్యులు గౌడ సంఘం అధ్యక్షులు కొండ వెంకటయ్య గౌడ్ ఎంపిటిసిలు ఎడవల్లి నరేందర్ రెడ్డి ఎడవల్లి కరుణశ్రీ పాపిరెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ ఎడవల్లి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ ముదిగంటి మధు కర్ర విద్యాసాగర్ రెడ్డి ఎడవల్లి నరసింహారెడ్డి బుర్ర దేవుని వెంకటేశం గౌడ్ బత్తిని గంగయ్య గౌడ్ పొన్నం లింగస్వామి గౌడ్ కొండ మునీందర్ గౌడ్ అలువాల విష్ణు పూదూరి మల్లేశం గౌడ్ బుర్ర సాయిలు గౌడ్ ఏపూరి వెంకటేశం గౌడ్ నేరెళ్ల తిరుపతి గౌడ్ ముంజ ముత్తయ్య గౌడ్ కొలిపాక తిరుపతి రాగుల అశోక్ గౌడ్ ఇనుగుర్తి రఘు దాసరి అనిల్ దాసరి రవిశాస్త్రి దాసరి కనకయ్య గాజులవేణి మహేష్ నరేష్ కాసారపు శ్రీకాంత్ గౌడ్ సోషల్ మీడియా కన్వీనర్ కాసారాపురాజు గౌడ్ ఏపూరి నరేష్ గౌడ్ ఏగోళపు ప్రేమ్ కుమార్ గౌడ్ పైండ్ల మధు నేరెళ్ల నవీన్ గౌడ్ కర్నాబాజా ప్రవీణ్ గౌడ్ మీడియా మిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించి మానవత దృక్ప తాన్ని చాటుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నేచర్ యూత్ అసోసియేషన్ తరపున వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# వైసిపి కి 11వ వార్డు యూత్ మద్దతు

కర్నూలు
కర్నూల్ నగరం 11 వ వార్డు యూత్ జగనన్న చేసిన అభివృద్ధి మరియు సంక్షేమంకు ఆకర్షితుల నేడు బాబు బాయ్ ఆధ్వర్యంలో ఆరిఫ్, షబ్బీర్, ఉమర్ ఫరూక్, ఇర్ఫాన్ మరియు వారి మిత్ర బృందం కర్నూలు నియోజక వర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏ ఎం డి ఇంతియాజ్ మరియు కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైసిపి ఆఫీసు నందు వైసీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఎం డి ఇంతియాజ్ వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# చిన్నారి అదృశ్యం



మహబూబ్ నగర్ మహబూబ్నగర్ మండలం బొక్కలోనిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి మూడేళ్ల బాలుడు అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. రాత్రి తల్లిదండ్రుల వద్ద నిద్రిస్తున్న బాలుడు ఉదయం లేచి చూసే సరికి కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జాగిలాల సహాయంతో గ్రామంలో గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు జాగిలాల రైల్వే లైన్ వరకు వెళ్లి నిలిచిపోయాయి. బాలుడిని ఎవరైనా ఎత్తుకువెళ్లారా లేక జంతువులు దాడిచేసి ఎత్తుకెళ్లాయా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు..

# బట్టల పై GST తెచ్చింది ఎవరు ?




గతంలో వాళ్ళ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యాట్ రెడీమేడ్ బట్టల పైన 28% ఉండే మరి అప్పుడు తెలవదా ఆయనకు మల్ల తర్వాత నూలు మీద 18% నుంచి 24% వ్యాట్ ఉండే ఇవన్నీ పొన్నం ప్రభాకర్ తెలుసుకోవాలి
సిరిసిల్ల బతుకమ్మ చీరలు 270 కోట్లు బకాయలు రెండు ప్రభుత్వాలు కలిసి సిరిసిల్ల కు ఆకలి చావులు తెచ్చి నేత కార్మికులు ఉరేసుకోవడానికి కారణము
అప్పటి బీఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణము మీకు చిత్తశుద్ధి ఉంటే సిరిసిల్ల నేత కార్మికులకు ఏదైనా ఇస్తా అంటున్నావ్ కదా వారం

రాజ రాజన్న సిరిసిల్ల జిల్లా , 29 ఏప్రిల్ 2024 , ప్రజాబలం ప్రతినిధి
,
మొన్నటి రోజున పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రి బట్ట పైన GST వేస్తుంది ఈ కేంద్ర ప్రభుత్వం బిజెపి వచ్చే జీఎస్టీ స్టార్ట్ చేసింది అని చెప్పింద్రు జిఎస్టి అనేది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నుంచి ప్రపోజల్ పెడతానే ఉన్నారు వాళ్ళతోని ఇంప్రూవ్మెంట్ చేయడం వాళ్ళ వల్ల చేతకాలె మన్మోహన్ సింగ్ అధ్యక్షతన ఇది ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నాలు జరిగినాయి వాళ్లతోనే చేతకాకుండా పక్కకు పడిన దాన్ని నరేంద్ర మోడీ దాన్ని కంప్లీట్ గా అమలు చేసిందు అని మీకు తెలియజేస్తున్న పొన్నం ప్రభాకర్ గత రాష్ట్ర ప్రభుత్వం %+తూ% రిఫండ్ ఇయ్యాలే ఇప్పుడు మరి మీరు ఇస్తున్నారా ఇస్తలేరా తెలువది అదేదో నా పాత బకాయిలు ఏన్నీ ఉంటే అన్ని మీరు వ్యాపారులకు వెంబడే 7% %+తూ% రిటన్ ఇచ్చి మీరు ఏదైనా చెప్పాలె లేకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వము GST టెక్స్టైల్ పైన తీసేస్తున్న అని ప్రకటించి %+తూ% కౌన్సెల్ కు ఒక లెటర్ ముఖ్యమంత్రి చే రాయించి GST పూర్తి భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఒక లెటర్ రాసిన తర్వాత %+తూ% మీద పొన్న ప్రభాకర్ మాట్లాడాలి.
పొన్నం ప్రభాకర్ GST గురించి మాట్లాడుతాడు గాని ఆయనకు లోపట మొత్తం 270 కోట్లు ఇచ్చి నువ్వు సిరిసిల్లకు రా మాకు ఓట్లు వేస్తేనే డబ్బులు ఇస్తాం అని మాట్లాడతావా గత ప్రభుత్వం కూడా ఇలాగే బెదిరించి ఓట్లు వేయించుకుంది వాళ్లకు ఏ గతి పట్టిందో మీకు కూడా అదే గతి పడుతుంది
బతుకమ్మ చీరలకు సంబంధించిన 270 కోట్ల బకాయిలలో 50 కోట్లు ఇస్తా మళ్లీ ఇస్తా అని చెప్పడానికి నువ్వు మాకు ఇచ్చేదేమన్నా బిచ్చమా మేము కష్టపడి నేసి ఇచ్చిన బట్టకు మా కష్టం రూపాలు 270 కోట్లు వెంబడే రిలీజ్ చేసి మాట్లాడు
నువ్వు GST మీద మాట్లాడాలంటే GST కౌన్సిల్ లెటర్ రాసి సిరిసిల్లకు రా నీతో చర్చించడానికి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉన్నదని తెలియజేస్తున్నాం
భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిలు కైలాష్ కొండ నరేష్ ఎనుగంటి నరేష్ పత్తిపాక సురేష్ పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సదానందం పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిషన్ పట్టణ కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్ మహేశుని అనిల్ అంకారపు రాజు గుడ్ల సురేష్ అనిల్ రాజు పోసెట్టి శేఖర్ బాలసాని అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఖాయం

సిద్దిపేట
దుబ్బాక రెడ్డి ఫంక్షన్ హాల్లో మెదక్ పార్లమెంట్ కిసాన్ మోర్చా సమ్మేళనం కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు, కిసాన్ మోర్చా నాయకులు పాల్గోన్నారు.
రఘునందన్ రావు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి డబ్బులు పెట్టి ఓట్లు కొనడం మాత్రమే తెలుసు. ఎంపీ ఎన్నికలయ్యాక కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఖాయం. గల్లీలో, ఢిల్లీలో లేని కారు పార్టీని గెలిపిస్తే మనకు మిగిలేది శూన్యం. గతంలో కెసిఆర్ వంద అబద్ధాలు ఆడితే రేవంత్ రెడ్డి వెయ్యి అబద్ధాలు ఆడేందుకు సిద్దంగా ఉన్నాడని అన్నారు.

## గుంటూరు నగరంపాలెం సీఐ వీఆర్ కు బదిలీ

గుంటూరు: గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ సీఐ లోకనాదం ను వీఆర్ కు పంపిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. గుంటూరు నగరంలోని ఏసు భక్త నగర్ కు చెందిన విడుదల రజినీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయటానికి వెళ్తున్న క్రమంలో ఆమెని కిడ్నాప్ చేశారనే ఆరోపణలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటన సంబంధించి ఉన్నతాధికారులకు సరైన సమాచారం అందించడంలో నిర్లక్ష్యం వహించారనే కారణంతో ఆయనను వీఆర్ కు పంపించారు.

## తిరుమలలో నిలిచిన జనసేన ప్రచారం

తిరుమల తిరుమలలో జనసేన ప్రచారంలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కూటమి అభ్యర్థులకు మద్దతుగా జనసేన తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్ కొండ పై ఉన్న బాలాజీ నగర్ లో ప్రచారం మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ప్రచారాన్ని అడ్డుకున్నారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ప్రచారాన్ని ఎలా అడ్డుకుంటారని కిరణ్ రాయల్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చివరకు ప్రచారం ఆపేసి వెనుదిరిగారు

### వైసీపీలో చేరిన పరమాన్ దొడ్డి గ్రామం టిడిపి నాయకులు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బుట్టా రేణుక



ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి గ్రామం లో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో మండల అధ్యక్షుడు బి.ఆర్ బసిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం పరమానందొడ్డి గ్రామం టిడిపి నాయకులు తెలుగు చిన్న నరసన్న, తెలుగు రామాంజనేయులు,తెలుగు గోవిందు, తెలుగు రంగన్న, తెలుగు హనుమంతు,టిడిపిని వీడి వైయస్సార్ పార్టీలో చేరడం జరిగింది.వీరిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో పరమాన్ దొడ్డి గ్రామ వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, గొల్ల రంగన్న, బోయ అనుమప్ప,చాకలి ఈరన్న, చాకలి మల్లయ్య, నరసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి ఆర్డిటి వారి ఆధ్వర్యంలో ఉచిత విద్య

తుగ్గలి 2024 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఆర్డిటి ఉచిత విద్య ఇచ్చేందుకు అర్హత పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఆర్డిటి వారు తెలిపారు.ఈ సందర్భంగా మండల ఆర్డిటి కోఆర్డినేటర్ రామాంజనేయులు శనివారం మాట్లాడుతూ మార్చి 2024 నందు పదవ తరగతి నందు పాసైన విద్యార్థులు ఆర్ డి టి సెట్-2024 కు అప్లై చేసుకోవటానికి సంస్థ అవకాశం కల్పించిందన్నారు.స్టేట్ సిలబస్ వారు 500 ఆపైన మార్కులు వచ్చిన వారు సెంట్రల్ సిలబస్ విద్యార్థులు 420 ఆపైన మార్కులు వచ్చిన వారు ఆర్డిటి వెబ్సైట్ నందు మే 4వ తేదీ లోపు వాళ్ళ ఏరియా ఆర్.డి.టి ఆఫీస్ కి వచ్చి అప్లై చేసుకోవాలన్నారు.దరఖాస్తు ఫారం తో పాటు టెన్త్ క్లాస్ మార్క్స కార్డ్,హాల్ టికెట్,విద్యార్థి ఆధార్ కార్డ్,తండ్రి ఆధార్ కార్డు,తల్లి ఆధార్ కార్డు,స్టడీ సర్టిఫికేట్ రేషన్ కార్డ్ ,కులము మరియు ఆదాయం సర్టిఫికేట్ ,4 పాస్ ఫోటోలు సమర్పించాలన్నారు.అలాగే విద్యార్థి వారి పేరెంట్ ఒక్కరు తప్పక రావాల్సి ఉంటుందన్నారు.ఎస్సీ,ఎస్టీ పిల్లలు ఏ పాఠశాల నందు చదివినను అర్హులన్నారు.ఇతరలు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉంటేనే అర్హులన్నారు.అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పిల్లలు ఇందుకు అర్హులని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఇందుకు అర్హులు కారు అని తెలిపారు.పరీక్ష మే 19వ తేదీ ఉంటుందన్నారు. ఇంకా వివరాల కొరకు సెల్ నెంబర్ 8142564628 కి ఫోన్ చేయాలని తెలిపారు.

# మల్కాజ్గిరి పార్లమెంటు బరిలో 22 మంది అభ్యర్థులు



జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 29:
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో లో మల్కాజ్గిరి నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను పరిశీలన (స్క్రూటీని) అనంతరం మల్కాజ్గిరి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్ దాఖలు చేయగా పరిశీలన లో 77 మంది అభ్యర్థుల నామినేషన్ లు తిరస్కరించగా,37 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించడం జరిగిందని, ఈ రోజు జరిగిన విత్ డ్రా లో 15 మంది అభ్యర్థులు ఉపసంహరించుకోగా, 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని,ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల సమక్షంలో సింబల్ ల ను కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.ఎన్నికల బరి లో ఉన్న అభ్యర్థుల వివరాలు తెలుపనైనది.
1.పట్నం సునీత మహేందర్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, 2. ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ, 3. రాగిడి లక్ష్మారెడ్డి, భారత రాష్ట్ర సమితి 4.శీలం అనిత, బహుజన్ సమాజ్ పార్టీ 5. కొండా అప్పారావు,రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ, 6. చామకూర రాజయ్య అలియాస్ పిడికిలి రాజు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా 7. జువ్వా ఫణికుమార్, జై భారత్ నేషనల్ పార్టీ 8. పెద్దపల్లి సందీప్, భారతీయ యువకుల దళం 9.బోయిన దుర్గాప్రసాద్ యాదవ్, ధర్మ సామాజ్ పార్టీ 10.నక్క యాదీశ్వర్, తెలంగాణ పబ్లికన్ పార్టీ11. నర్రా సుఖేందర్ రెడ్డి, విద్యార్థుల రాజకీయ పార్టీ 12. కంటే సాయన్న, స్వతంత్ర అభ్యర్థి 13. చిరిపిరెడ్డి రమేష్, స్వతంత్ర అభ్యర్థి 14. దొంతుల బిక్షపతి స్వతంత్ర అభ్యర్థి 15. పెసరి కాయల పరీక్షిత్తురెడ్డి, స్వతంత్ర అభ్యర్థి 16.బంజపల్లి సుధారాణి స్వతంత్ర అభ్యర్థి 17.మౌతం సంపత్ ,స్వతంత్ర అభ్యర్థి 18. రాజేష్ మిశ్రా శివ్, స్వతంత్ర అభ్యర్థి 19. తల్లాడ వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థి 20. పెండ్యాల శేష సాయి వరప్రసాద్, స్వతంత్ర అభ్యర్థి 21. భారత సుదర్శన్, స్వతంత్ర అభ్యర్థి 22. ఆర్. సుబెందర్ సింగ్, స్వతంత్ర అభ్యర్థి. మల్కాజిగిరి జిల్లా నియోజకవర్గ ఎన్నికల బరిలో ఈ అభ్యర్థులు ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## సిరిసిల్లలో “buyer seller meet”




రాజన్న సిరిసిల్ల జిల్లా, 29 ఏప్రిల్ 2024, ప్రజా బలం ప్రతినిధి,
రోజున ఉదయం 11.00 గంటలకి శివనగర్ లోని శివాలయంలో హైదరాబాదు పత్రగాట్ కు చెందినా వస్త్ర వ్యాపారాలు వారికీ అవసరమైన వస్త్ర ఉత్పత్తి ఆర్డర్స్ ను సిరిసిల్ల మ్యాక్స్ మరియు SSI యూనిట్లు మరియు ఇతరులకు ఇచ్చి వారి నుండి వస్త్రాన్ని కొనుగోలు చేయుటకై buyer seller meet ఏర్పాటు చేయడం జరిగినది.
ఇట్టి buyer seller meet సిరిసిల్ల లోని వస్త్ర వ్యాపారాలు, ఆసాములు పాల్గొని వారు ఉత్పత్తి చేసే వివిధ రకాల వస్త్రాల వివరాల గురించి వివరించడం జరిగినది. అదేవిధంగా పత్రగాట్ కు చెందినా వస్త్ర వ్యాపారాలు మాట్లాడుతూ తమకు అవసరమైన వివిధ రకాల వస్త్ర ఉత్పత్తి కై సిరిసిల్లలోని ఆసాములు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసారు. అలాగే మార్కెటుకు అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి కొరకు సంప్లిల్స్ తయారు చేసి ఇవ్వవలసినదిగా కోరియున్నారు. సంపిల్స్ కు అనుగుణంగా ఆర్డర్స్ ఇచ్చి వారి నుండి వస్త్రం కొనుగోలుకై సుముఖత తెలియజేసియున్నారు.
ఇట్టి సమావేశంలో శ్రీ యం. వెంకటేశం, ఉప సంచాలకులు (చే & జౌ), హైదరాబాదు గారు మరియు శ్రీ వి. అశోక్ రావు, ఉప సంచాలకులు (చే & జౌ), వరంగల్ గారు పాల్గోన్నడం జరిగినది, శ్రీ యం. సాగర్, సహాయ సంచాలకులు (చే&జౌ), రాజన్న సిరిసిల్ల గారు. అదేవిధంగా పత్రగాట్ కు చెందినా దాదాపు (10) వస్త్ర వ్యాపారాలు, చేనేత మరియు జౌళి శాఖ సిబ్బంది, ఇతరులు పాల్గొనడం జరిగినది.

## సీఎం రేవంత్ రెడ్డికి పోలీసుల సమన్లు

న్యూఢిల్లీ
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేశారు. అమిత్ షా ఫేక్ వీడియో కేసులో సీఎంతో పాటు పలువురికి సమన్లు ఇచ్చారు. మే 1న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. రిజర్వేషన్ల అంశంలో అమిత్ షా ఫేక్ వీడియోను షేర్ చేశారంటూ పలువురు కాంగ్రెస్ నేతలకు సమన్లు ఇచ్చారు. ఈ విషయంలో ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండియా కూటమి నేతలు ఫేక్ వీడియోలు వ్యాప్తి చేస్తున్నారని ఫైరయ్యారు..

## తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తమిళి సై

తెలంగాణ రాష్ట్రం లో ప్రచారానికి రావడం,ప్రజలని కలవడం అదృష్టం గా భావిస్తున్న... అవకాశం కల్పించిన అధిష్టనం కి ధన్యవాదాలని మాజీ గవర్నర్ తమిళిసై అన్నారు. ఎన్నికల ప్రచారం లో వీలైనన్ని ఎక్కువ స్థానాలలో ప్రచారం చేస్తాను...మెజార్టీ స్థానాలు గెలుస్తున్నాం. ఫలితాల తరవాత తెలంగాణ నుండి ఎక్కువ మంది కేంద్ర మంత్రులు గా ఉంటారు. సౌత్ చెన్నై లో హోరా హోరీ పోటీ ఉంది..కానీ గెలిచి తిరుతాను. రిజర్వేషన్ అంశం తీసివేసే ప్రసక్తే లేదు.దీని పై కేంద్రం క్లారిటీ ఇచ్చింది...తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ఎమర్జెన్సీ విధించింది ఎవరు? ఆ సమయం లో బాధితురాలు నీ నేను.ఎమర్జెన్సీ సమయంలో నా తండ్రిని అరెస్ట్ చేశారు అప్పుడు ఎంతో ఇబ్బంది పడ్డాము. అలాంటి పార్టీ కి రాజ్యాంగం గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు.

## మోదీ నైతికంగా దిగజారారు మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్
రిజర్వేషన్లకు ఆరెస్సెస్ వ్యతిరేకం. దెబ్బ తగిలిందనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ బయటకి వచ్చి స్టేట్మెంట్ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ ని యూటీ చేయమని కొందరు అడిగితే సోనియా ఒప్పుకోలేదు. ఆత్మగౌరవం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బీజేపీ నుండి బయటకి రండి. రిజర్వేషన్లు అంటే అసహ్య భావన ఉన్న బీజేపీని ఓడగొట్టండి. రిజర్వేషన్లు ముట్టుకుంటే మాడిమసై పోతారు. ఒక మంత్రిగా కాదు బీసీ బిడ్డగా మాట్లాడుతున్నా. రిజర్వేషన్లను కాపాడుకోవడానికి ప్రతి ఊర్లలో జేఏసీలు ఏర్పాటు చేసుకొని పోరాడుదాం. తెలంగాణ పోరాటం లాగా రిజర్వేషన్లు కాపాడుకునే పోరాటానికి సిద్ధంకండి. ప్రచారానికి వచ్చే బీజేపీ నాయకులను గ్రామాల్లో నిలదీయండి. నలుగురు బీజేపీ ఎంపీలు తెలంగాణ గుడులకు చేసిందేంటి? పదేళ్లలో బీజేపీ ఎన్ని గుళ్ళు నిర్మించింది. మంగళ సూత్రాలు తెంచే సంస్కృతి మాది కాదు.ఆస్తులు ఇచ్చిన చరిత్ర తప్పా గుంజుకున్న చరిత్ర కాంగ్రెస్ కి లేదు. మోదీ నైతికంగా దిగజారారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఎత్తేస్తారు. కుల గణనకి బీజేపీ వ్యతిరేకం. రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీ బీజేపీ. కాంగ్రెస్, మండల్ కమిషన్ తెస్తే జీర్ణించుకోలేక కమండల యాత్ర చేసింది బీజేపీ అని అన్నారు.

# ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ఎందుకివ్వడం లేదు?

**జగన్ కుట్రలో కళంకిత అధికారులూ భాగమయ్యారు**

**పెన్షన్ డబ్బులు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పి ప్రాణాలు తీస్తారా.?**

**మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.?**

**ఎన్నికల కమిషన్ ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు**

**33 మంది వృద్ధుల మరణాలకు సీఎం జగన్ దే బాధ్యత..**

**వారి ఉసురు ఊరికే పోదు**

**–టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



గూడూరు/కోడుమూరు

ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నా ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నారని...వీళ్లందరితో పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చన్నారు. కర్నూలు జిల్లా, గూడూరులో సోమవారం క్యాంప్ సైట్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....“సీఎంగా జగన్మోహన్ రెడ్డి తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనంతో ఉండాల్సిన సీఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాలి..కానీ స్వార్థ ప్రయోజనాల ఇవ్వడం కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది...కానీ వితండ వాదంతో ప్రభుత్వం పెన్షన్ల పంపిణీని రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి డబ్బుల్లేక...3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. మార్చి 29న వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బుల విడుదల చేయకోపోయినా పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయనివ్వలేదు అని వృద్ధులను పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. కావాలనే వృద్ధులను వైసీపీ నేతలు ఎండల్లో తిప్పించారు. ఈ రకంగా కుట్రలు, కుతంత్రాలు చేసి 33 మందిని బలితీసుకున్నారు...ఈ హత్యల వివరాలు కూడా వాళ్లే చెప్పారు. ఈ 33 మరణాలు ప్రభుత్వ హత్యలే...వారి ఉసురు ఊరికే పోదు. ఇంటి వద్దే పెన్షన్ అందించాలని సీఎస్ ను కోరితే పట్టించుకోలేదు.

**జగన్ చేసే కుట్రలో అధికారులూ భాగమయ్యారు**

జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలను ఆయన మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. 33 మంది మరణాల్లో అధికారులు కూడా భాగమయ్యారు. నెల క్రితం నాటి కుట్రలకు ఇప్పుడు మళ్లీ తెరలేపారు. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ కింద పని చేయాలి. పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి విజ్ఞప్తి చేశాం. గత ఘటనలు పునరావృతం కాకుండా పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ కూడా చెప్పింది. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ చెప్పినా వినకుండా...ఇవ్వడం కుదరదు...ఇళ్లు తెలీవు అని మొండికేస్తున్నారు. మొన్నటి దాకా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతా వివరాలు లేవు అని...ఇప్పుడు బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని చెప్తున్నారు. అప్పుడు లేని అకౌంట్లు...ఇప్పుడు ఎలా వచ్చాయి.? ఆధార్ లింక్ ఉన్న లబ్ధిదారులకు అకౌంట్లో...మిగతా వారికి ఇంటి వద్ద ఇస్తామన్నారు. 65,49,000 వేల మంది లబ్ధిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరియాయన్నారు. మిగిలిన వారికి ఇంటికి వెళ్లి ఇస్తామన్నారు...మరి వీళ్ల ఇంటి సమాచారం ఎలా దొరికింది.? రాత్రికిరాత్రి కనుక్కొన్నారా.? 25 లక్షల మంది అనారోగ్యంతో ఉన్నారు...బ్యాంకుల వద్దకు రాలేరు అందుకే నేరుగా ఇస్తామని చెప్తున్నారు...అంతమంది అనారోగ్యంతో ఉన్నారని మీకు ఎలా తెలిసింది...ఎప్పుడు తెలుసుకున్నారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవు అన్నారు...వీరికి అకౌంట్లు లేవు అన్న సంగతి మీకు ఎలా తెలుసు.? భోగస్ రిపోర్టులతో కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేయాలి.

**మీ రాజకీయం కోసం మండుటెండల్లో వృద్ధుల ప్రాణాలు పణంగా పెడతారా.?**

వృద్ధులకు అకౌంట్లో వేస్తే డబ్బులు పడ్డాయని వారికి ఎలా తెలుస్తుంది...ఎవరు చెప్తారు..వారి వద్ద సెల్ ఫోన్లు ఉంటాయా.? మొన్న సచివాలయాల చుట్టూ తిప్పారు...ఇప్పుడు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పుతారా.? బ్యాంకుకు వెళ్లాలంటే కనీసం 5 కి.మీ వెళ్లి తెచ్చుకోవాలి...బ్యాంకు సిబ్బంది లేకుంటే పడిగావులుకాయాలి. 46 డిగ్రీల ఎండలు కాస్తున్నాయి...మంచినీళ్లు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ సమయంలో పండుటాకులను మండుటెండల్లో బ్యాంకుల చుట్టు తిప్పడం సమంజసమా.? స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడానికి బీఎల్వోలను వినియోగించుకుంటే... ఎన్నికల నాటికి స్లిప్పులు ఇవ్వడం కూడా సులభతరం అవుతుంది. 13వ తేదీ జరిగే ఎన్నికలకు 1వ తేదీ నుండే స్లిప్పులు ఇస్తారా.? జీతాల రూపంలో ప్రజల డబ్బులు తినే అధికారులు ఒక వ్యక్తి, పార్టీ ప్రయోజనం కోసం పనిచేయడం కూడదు. టెయింటెడ్ అధికారులు ప్రజాస్వామ్యానికే పెద్ద ప్రమాదం. ఇంత అసమర్థతతో ఉన్న మీరు ప్రశాంతంగా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు.? ఓటర్లకు ఏం రక్షణ కల్పిస్తారు? పెన్షన్ల విషయంలో ఎవ్వరికి ఏది జరిగినా....చనిపోయినా ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుంది. పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయడం చేతకాకపోతే విధుల నుండి తప్పుకుంటే చేతనైన వాళ్లు పంపిణీ చేస్తారు. సీఎస్ కార్యాలయం ముందు ప్రతిపక్షాలు ఎప్పుడైనా ధర్నాలు చేసిన పరిస్థితి ఉందా.? ఎన్నిసార్లు డిమాండ్ చేయించుకుంటారు?

**వృద్ధుల మరణాలకు జగనే బాధ్యత వహించాలి**

పెన్షన్ల పంపిణీ ఆలస్యానికి జవహర్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, శశిభూషన్ బాధ్యత వహించాలి. అధికార యంత్రాంగం కూడా కోడ్ తర్వాత సీఎం కింద పని చేయడానికి వీల్లేదు. మొన్న జగన్ మేనిఫెస్టో విడుదల చేసిన రోజు కూడా ఓ అంశంలో కరెక్టేనా ధనుంజయ్ అని అడిగారు. ధనంజయ్ రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లోఏం పని.? ఒకసారి ఎలక్షన్ కోడ్ వచ్చాక సీఎస్, కలెక్టర్ సీఎం ఆదేశాలను పరిగణలోకి తీసుకోకూడదు...అలా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే. గత నెల ఎంతమందికి పెన్షన్ ఇచ్చారో చెప్పకుండా...ఎంతమంది చనిపోయారో క్లారిటీగా చెప్పారు. ఇంటింటికి పెన్షన్ ఇవ్వండని మేము అడిగాం...ఎన్నికల కమిషన్ అదే చెప్పింది. కుదరదు అని సీఎస్ ఎలా చెప్తాడు.? క్షేత్రస్థాయిలో ఊర్లో ఉండే వ్యక్తే...ఊర్లో వారికి పెన్షన్ ఇవ్వొచ్చు. తెల్లవారుజామునే పోటీ పడి పెన్షన్ ఇచ్చామని చెప్పిన మీరు ఇప్పుడెందుకు ఇవ్వరు.? పెన్షన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగి చనిపోయిన వారికి పరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ హత్యల కిందే కేసు నమోదు చేయాలి. ఈ హత్యలకు సీఎస్ జవహర్ రెడ్డి, సీఎం జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలి. డబ్బులు విడుదల చేయకుండా పెన్షన్ కోసం సచివాలయాల చుట్టూ తిప్పించడం వల్లే చనిపోయారు. చంపడానికి సచివాలయాల వద్దకు వాళ్లు తీసుకొస్తే..కాపాడటానికి మేము నీళ్లు, భోజనం, మజ్జిగ అందించాం. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ అందిస్తాం. కానీ జగన్ మాత్రం పెంచిన రూ.500 కూడా 2025కు రూ.250, 2029కి రూ.250 పెంచుతానని చెప్పాడు. 2029 ఏప్రిల్ లో పెంచితే కేవలం 3 నెలలు మాత్రమే పెంచిన పెన్షన్ అమలు చేస్తామని జగన్ చెప్పాడు. పెన్షన్ డబ్బును బ్యాంక్ అకౌంట్లో వేస్తే...బకాయి ఉంటే అవి కోత పడే అవకాశం ఉంది.” అని చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసీపీ మేనిఫెస్టో చిత్తు కాగితం

### జగన్ కు ప్రజలే గుణపాఠం చెప్తారు

### కూటమితోనే అభివృద్ధి

## పశ్చిమ ఎన్నికల ప్రచారంలో సుజనా చౌదరి

విజయవాడ అమరావతిని అణగదొక్కి ఏపీ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించిన వైసీపీకి ఎన్నికల్లో ఓటుతోనే బుద్ధి చెప్పాలని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం 38 డివిజన్ లో సుజనా ప్రచారం చేశారు. 38వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పితాని పద్మ, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు తమ్మిన లీలా కరుణాకర్, జనసేన డివిజన్ అధ్యక్షుడు నాళం ఠాకూర్ తో కలిసి పున్నమిఘాట్ , విద్యాధరపురం, కుమ్మరిపాలెం, కొట్టేటి కోటయ్య వీధి, నాలుగు స్తంభాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సుజనా పర్యటించారు. సుజనాకు స్థానికులు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఎన్నికల్లో వైసీపీకి సరైన రీతిలో బుద్ధి చెప్పాలని సుజనా పిలుపునిచ్చారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన వెల్లంపల్లి విజయవాడ పశ్చిమ నియోజవర్గానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పాత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా వైసీపీ కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ మేనిఫెస్టో ఒక చిత్తు కాగితం అని సుజనా అభివర్ణించారు. యువతకు ఉద్యోగాలు లేవు పట్టుమని పది పరిశ్రమలు రాలేదు కల్తీ లిక్కర్ తో ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ఓటు ద్వారానే బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటానని వక్ఫ్ బోర్డు ఆస్తులను పరిరక్షిస్తామని హజ్ హౌస్ నిర్మాణాలను చేపట్టి అభివృద్ధికి సహకరిస్తామని వివరించారు ఎన్డీ హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కూటమితోనే అభివృద్ధి మరింత సాధ్యమన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే బీజేపీ–టీడీపీ– జనసేన కూటమిగా ఏర్పడ్డాయని ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎం ఎస్ బేగ్ , టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, గొల్లపూడి మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు, మాజీ కార్పొరేటర్లు అబ్దుల్ ఖాదర్, కరిముల్లా, టీడీపీ డివిజన్ మాజీ అధ్యక్షులు సురభి బాలు సుజనాకు మద్దతుగా నిలిచారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ హండ్ బాల్ పోటీలకు ఏస్ కె ఎన్ ఆర్ విద్యార్థి



జగిత్యాల,

ఈ నెల 23 న హాండ్ బాల్ ఇంటర్ కాలేజి సెలక్షన్స్ కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల జరిగాయి. ఈ సెలక్షలలో జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన బిఏ రెండవ సంవత్సర విద్యార్థి చింత మధు శాతవాహన యూనివర్సిటీ తరపున ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి కీ హండ బాల్ గేమ్ కి సెలక్షన్ అయ్యారు.ఈ పోటీలు తేది మే 2 నుండి మే 12 వరకు మహత్మ గాంధీ యూనివర్శిటి కేరళ రాష్ట్రం లోని కొట్టాయంలో జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాలలో సోమవారం మధు కు మెమొంటోను అందేసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరిగెల అశోక్, వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్, కళాశాల ఫిజికల్ డైరక్టర్ తో పాటు ఎలిజబెత్ రాణి అధ్యాపకులు అభినందించిన వారిలో ఉన్నారు.

# తిరుమల లడ్డును గంజాయితో పోలిస్తే..

## పుణ్యక్షేత్రం లో పుట్టగతులునీడవు వైసీపీ మహిళల విమర్శ

తిరుమల

ప్రపంచవ్యాప్తంగా అతి పవిత్రంగా కంటికి అద్దుకుని తీసుకునే .. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డును గంజాయితో పోల్చడం , ఉమ్మడి పార్టీల నాయకులకు తగదని .. వైకాపా మహిళా నేత రుద్రరాజు శ్రీదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు కార్పొరేటర్ దూదికుమారి కాపునాడు మహిళా అధ్యక్షురాలు గల్లా కవిత , కోశాధికారి ఉష , శైలు , రాధా , కుమారి తదితరులతో కలిసి శ్రీదేవి మాట్లాడుతూ .. మత్తు పదార్థాల వినియోగంపై యువతను మార్చడానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి నిర్మానుషమైన , మారుమూల ప్రాంతాలలో , ముళ్ళ పొదల్లో తిరిగి మత్తుకు బానిసలయిన వారిని పోలీసులకు పట్టించి .. వారిలో మార్పు తీసుకొచ్చి , యువత జీవితాలను కాపాడారని కొనియాడారు. అలాగే కరోనా కాలంలో కరోనాతో చనిపోయిన అనాధ శవాలకు సైతం దహన క్రియలు చేయించిన ఘనత భూమనదన్నారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా వెంటనే వాటిపై స్పందించి కరోనా నుంచి కరుణామయుడు లా కరుణాకర్ రెడ్డి కాపాడారన్నారు. కరోనాకాలంలో ఈ మూడు పార్టీలు ఎందుకు ప్రజా సేవ కు ముందుకు రాలేదని ప్రశ్నించారు. ఈ సేవలతో నాలుగు సార్లు ఎమ్మెల్యే భూమనకు కరోనా వచ్చిందని.. దాన్ని సైతం లెక్కచేయక తిరిగి ప్రజల మధ్య తిరుగుతూ జనాన్ని భూమన అప్రమత్తం చేశారన్నారు. నిజంగా ఉమ్మడి పార్టీలకు యువతను కాపాడాలనుకుంటే .. గంజాయి అమ్మక ప్రదేశాలను , మాకు చూపిస్తే దానిపై అందరం కలసి చర్యలు తీసుకుంటాం , అంతేగాని నోరు ఉంది కదా అని తప్పుడు సమాచారాన్ని మీడియా ముందు వ్యాఖ్యానించడం మంచిది కాదని హెచ్చరించారు. ఓటమి భయం కూటమికి పట్టుకొని.. ఇలా లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. టిడిపి చైర్మన్ దర్శనాలను అమ్ముకుంటున్నారని .. తప్పుడు విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. వైకాపా కార్యకర్తలు వెళ్లి దర్శన లెటర్లు ఇమ్మన్నా కూడా దానిని కరుణన్న తిరస్కరిస్తూ.. ఇతర రాష్ట్రాల నుంచి నడుచుకుంటూ తిరుమలకు వచ్చే భక్తుల తో పోల్చుకుంటే.. అతి తక్కువ సమయంలో వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవడం మనకు సులువని.. అందరిలాగే మీరు దర్శనం చేసుకోవడం మంచిదని .. భూమన తమకు సర్ది చెప్పడం లోనే .. కరుణాన్న నిజాయితీని చూడవచ్చని కొనియాడారు.

# బాబుకు ఓటు వేస్తే పథకాలు గోవిందా

## పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి

## బాబుకు ఓటు... మీ కుటుంబాలకు చేటు

## పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?

## అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో ఎన్నికల ప్రచార సభలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి



చోడవరం

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన చోడవరం సిద్ధమేనా. ఇంతటి మండుటెండలో కూడా ఇంతటి అభిమానంతో ఈ సభకు వచ్చి ఆత్మీయతలను పంచిపెడుతున్న నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, నా ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పేద కుటుంబాల భవిష్యత్తును మార్చే ఎన్నికలివి**

కేవలం మరో రెండు వారాల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. ఈ జరగబోతున్న ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. మనం వేసే ఓటుతో రాబోయే 5 ఏళ్లలో మీ ఇంటింటి అభివృద్ధిని, పేద కుటుంబాల భవిష్యత్తును, పేదల తలరాతలను నిర్ణయించబోయే ఎన్నికలు ఇవి అని ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**బాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే**

ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు, మళ్లీ మోసపోవటమే.

ఇదీ చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యం. ఇదే మళ్లీ మోసం చేసేందుకు సాధ్యం కాని హామీలతో ఇప్పుడు చంద్రబాబు మేనిఫెస్టో ద్వారా చెబుతున్న సత్యం. ఈ విషయం ప్రతి ఒక్కరూ కూడా గుర్తెరగమని కోరుతున్నాను. బాబును నమ్మటం అంటే కొండచిలువ నోట్లో తలకాయపెట్టినట్లే అన్నట్టుగా ప్రతి ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను.

**పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరు సిద్ధమా ?**

మరి మన చోడవరంలో మీరంతా మీ ఇంటింటి భవిష్యత్తును రక్షించుకునేందుకు, ఆ పేదల వ్యతిరేకులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా?..

పేదలకు జై కొడుతున్న ఓ అవ్వ, ఓ అక్క, ఓ అన్నా.. మీరంతా చెప్పాలి.. ఓ బిందెడు పన్నీరు తీసుకెళ్లి బూడిదలో పోస్తే ఏమవుతుంది? ఆ బిందెడు పన్నీరు కాస్తా గోవిందా గోవింద.. ఈరోజు మనం మాట్లాడుకోబోయే విషయం కూడా ఆ గోవిందా గోవింద గురించే. ఈ తిరుపతిలో ఏడుకొండలుపై ఉన్న స్వామికి చెప్పే గోవింద నామం కాదు ఈ గోవిందా గోవింద ఏంటో తెలుసా? మన చంద్రబాబును నమ్మితే ప్రజల జీవితాలు ఏమవుతాయో, గతంలో ప్రజలు ఎలా చెడిపోయారో, ఆయన మోసానికి ప్రజల బతుకులు ఎలా అతలాకుతలం అయ్యాయో చెప్పే గోవిందా గోవింద.

మరి చంద్రబాబు ఈ రాష్ట్ర ప్రజల్ని నమ్మించి ఏమేమి గోవిందా గోవింద చేశాడో చూద్దామా? ఒకసారి గుర్తుకు తెచ్చుకుందామా? సిద్ధమేనా?

ఇది గుర్తుందా? అక్కా, అన్నా ఇది గుర్తుందా? (పాంప్లెట్ చూపిస్తూ) 2014లో ముఖ్యమైన హామీలంటూ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు తాను స్వయానా సంతకం పెట్టి ఇప్పటి కూటమిలో ఉన్న ఈ ముగ్గురు వ్యక్తులతో వాళ్ల ఫొటోలు పెట్టి ఇదే చంద్రబాబు, ఇదే దత్తపుత్రుడు, ఇదే మోడీగారి ఫొటోతో తాను స్వయంగా సంతకం పెట్టి ప్రతి ఇంటికీ పంపించిన ఈ పాంప్లెట్ మీ అందరికీ గుర్తుందా? చంద్రబాబు సంతకం కనిపిస్తోందా?

**చంద్రబాబును నమ్మి ఓటేస్తే....**

ఇది 2014 ఎన్నికలకు ముందు జాబు రావాలంటే బాబు రావాలన్నాడు. ఇంటికో ఉద్యోగం అన్నాడు. ఈ చంద్రబాబు వచ్చే దాకా.. ఎన్నికలు వచ్చేదాకా... ఎన్నికలు అయిపోయేదాకా ఈ చంద్రబాబు అన్న మాటలేమిటి? జాబు రావాలంటే బాబు రావాలి. ఒకవేళ జాబు ఇవ్వకపోతే ఏమన్నాడు. ఇంటింటికీ రూ.2వేల నిరుద్యోగభృతి అన్నాడా లేదా? మరి 5 ఏళ్లు, ప్రతి ఇంటికీ నెలనెలా రూ.2 వేలు అంటే 60 నెలల్లో రూ.1.20 లక్షలు ఏమైంది? నమ్మిన ఆ పిల్లలు, ఓటేసిన ఆ తల్లిదండ్రులూ ఏమైంది? చంద్రబాబును నమ్మి ఓటేశారు ఏమైంది? గోవిందా గోవింద.

ముఖ్యమైన హామీలంటూ ఇంకా ముందుకు పోదామా ఆయన ఏం చెప్పాడో? రూ.87,612 కోట్లు రైతు రుణాల మాఫీ అని కూడా మొదటి సంతకంతోనే మాఫీ అన్నాడు. బ్యాంకుల్లో పెట్టిన బంగారాన్ని విడిపిస్తానన్నాడు.

బ్యాంకుల్లో పెట్టిన బంగారం రావాలి అంటే బాబు రావాలి అన్నాడు. నా రైతన్నలు 2014లో ఈ మాటలు నమ్మి చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించారు. ఏమైంది అక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా గోవింద.

ఇంకా ముందుకు పోదామా.. ముఖ్యమైన హామీలంటూ రూ.14,205 కోట్లు డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రుణాలన్నీ మాఫీ చేస్తానన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు చంద్రబాబు నాయుడుని నమ్మారు. అప్పట్లో ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? గోవిందా గోవింద.

అప్పటి దాకా ఇస్తున్న సున్నా వడ్డీ కూడా గోవిందా గోవింద. మళ్లీ ముందుకు పోదామా.. ఇంకా ముఖ్యమైన హామీలు. ఇదే చంద్రబాబు ముఖ్యమైన హామీలు గుర్తున్నాయా అన్నా. ఇంకా ఏం రాశాడో తెలుసా? ఆడబిడ్డ పుడితే మీ బ్యాంకు అకౌంట్లలో రూ.25 వేలు డిపాజిట్ చేస్తామన్నాడు ఎన్నికలకు ముందు. ఎన్నికలు అయ్యాయి. నా అక్కచెల్లెమ్మలు వాళ్ల కుటుంబాలన్నీ చంద్రబాబును నమ్మారు. ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత ఏమైంది? ఒక్క రూపాయి అయినా మీ బ్యాంకు అకౌంట్లలో వేశాడా? మరి ఏమైంది? అన్నా, తమ్ముడూ ఏమైంది? గోవిందా.. గోవింద.

మహాలక్ష్మి పథకం కింద దేవతల పేరు పెట్టి కూడా మోసం చేసిన వ్యక్తి ఈ చంద్రబాబు ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు2014లో ముఖ్యమైన హామీలంటూ ఇచ్చిన ఇంకొక హామీ. ప్రతి పేదవాడికీ 3 సెంట్ల స్థలం. కట్టుకునేందుకు పక్కా ఇళ్లు అన్నాడు. నా అక్కచెల్లెమ్మలు, కుటుంబాలు ఈ మాట నమ్మారు. నమ్మి 2014 ఎన్నికల్లో ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారికి ఓటు వేస్తే ఏమైందక్కా తర్వాత. ఏమైందన్నా తర్వాత. గోవిందా.. గోవింద.

కనీసం ఏ పేదవాడికైనా ఒక్కటంటే ఒక్క సెంటు స్థలమైనాగానీ కట్టుకునేందుకు ఇంటికి ఇచ్చాడా? అని అడుగుతున్నాను.

హైదరాబాద్ పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సింది బాబు వచ్చాక ఏమైంది? ఓటుకు కోట్లు కేసులో అడ్డగోలుగా దొరికిపోయి మన ఉమ్మడి రాజధాని గోవిందా.. గోవింద. బాబును నమ్మి ఓటు వేసినందుకు ఢిల్లీతో రాజీపడి ప్రత్యేక హోదాను ఏం చేశాడు. దాన్నీ గోవిందా.. గోవింద. గోవిందా.. గోవింద. పైగా ప్రత్యేక హోదా ఏమైనా సంజీవినియా అని చెప్పి బరితెగించి కూడా మాట్లాడాడు ఈ పెద్దమనిషి. ప్రత్యేక ప్యాకేజీ గోవిందా. విభజన హామీలూ గోవిందా. సింగపూర్ కు మించిన రాజధాని అన్నాడు ఇదే పెద్దమనిషి చంద్రబాబు. పక్కనే అన్ని హంగులతో కనిపిస్తున్న వైజాగ్ ను వదిలేశాడు. సింగపూర్ కు మించి రాజధాని అన్న ఈ వ్యక్తి మన విశాఖపట్నం అన్ని హంగులతో కనిపిస్తున్నా వదిలేశాడు. పోనీ ఆ గ్రాఫిక్స్ రాజధాని ఏమైంది అంటే అదికూడా గోవిందా.. గోవింద.

బాబును నమ్మితే కొండ చిలువ నోట్లో తలపెట్టినట్టే.

ప్రతి నగరంలోనూ హైటెక్ సిటీ అన్నాడు. మరి మీ చోడవరంలో ఏమైనా కనిపిస్తోందా అని అడుగుతున్నాను. అది కూడా గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని అడుగుతున్నాను. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నాను. మరి 2014లో ముఖ్యమైన హామీలంటూ మీ ప్రతి ఇంటికీ ఈయన సంతకం పెట్టి, వీళ్ల ముగ్గురి ఫొటోలతో ప్రతి ఇంటికీ పంపించిన చంద్రబాబు ఇందులో చెప్పినవి ఒక్కటంటే ఒక్క హామీ అయినా నెరవేర్చాడా? మరి ఈ పెద్దమనిషిని నమ్మవచ్చా అని అడుగుతున్నాను. నమ్మవచ్చా అన్నా, తమ్ముడూ, అమ్మా.. నమ్మవచ్చా?

సూపర్ సిక్స్ అంటున్నాడు నమ్మవచ్చా? సూపర్ సెవెన్ అంటున్నాడు నమ్మవచ్చా? ఇంటింటికీ కేజీ బంగారం అంటున్నాడు, బెంజ్ కారు అంటున్నాడు నమ్మవచ్చా? నమ్మితే ఏమవుతుంది? కొండచిలువ నోట్లో తలకాయ పెట్టినట్టే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోండి.

బాబు అధికారంలోకి వస్తే పథకాలు గోవిందా.. వర్షాలు గోవిందా...

బాబు అధికారంలోకి వస్తే వర్షాలు గోవిందా. బాబు కుర్చీ ఎక్కితే రిజర్వాయర్లలో నీళ్లు గోవిందా. బాబు మాటలు నమ్మితే అంతే గోవిందా.. గోవింద. అందరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ అందరితో ఆలోచించండి అని మరొక్కమారు కోరుతున్నాను. మరో ముఖ్యమైన విషయం మీ అందరి దృష్టికీ తీసుకొస్తున్నాను. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేశానంటాడు. ఆయన 3 సార్లు సీఎంగా చేశాను అని కూడా చెబుతాడు. మరి ఈ పెద్దమనిషి చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా కూడా ఆయన చేసిన మంచి ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను. ఆయన చేసిన స్కీము ఒక్కటంటే ఒక్కటైనా గుర్తుకు వస్తుందా? అని అడుగుతున్నాను.

**దోచుకుని.. పంచుకునే దుష్ట చతుష్టయం.**

మరి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన ఈ వ్యక్తి, ఏ పేదవాడికీ ఏ మంచీ చేయని ఈ వ్యక్తి. తన హయాంలో తాను చేసిందేమిటి అంటే జన్మభూమి కమిటీలతో మొదలు పెడితే చంద్రబాబుకు ఇంత, దత్తపుత్రుడికి ఇంత, ఓ రామోజీ ఈనాడుకు ఇంత, ఆంధ్రజ్యోతికి, టీవీ5కి ఇంత అని వీళ్లంతా కలిసి రాష్ట్రాన్ని దోచుకోవడం, దోచుకున్నది పంచుకోవడం.. ఇదీ చంద్రబాబు గారు తన 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా 3 సార్లు సీఎంగా ఉంటూ తాను చేసిన పని ఇదీ. ప్రతి ఒక్కర్నీ ఆలోచన చేయమని అడుగుతున్నా. చంద్రబాబు దగ్గర అలా దోచుకున్న సొమ్ము చాలా ఉంది. అక్కా, అన్నా, తమ్ముడూ నేను చెప్పేది బాగా వినండి.

**చంద్రబాబు దోచుకున్న డబ్బు ఇస్తే వద్దనొద్దు..**

మీ బిడ్డ ఈరోజు బటన్ నొక్కితే రూ.2.70 లక్షల కోట్లు, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి ఎలాంటి లంచాలు, వివక్ష లేకుండా నేరుగా వెళ్లిపోతోంది. కానీ ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడుగారి హయాంలో ఆయన చేసిందేమిటి అంటే అక్కచెల్లెమ్మల కుటుంబాలకు డబ్బు ఇవ్వలేదు. ఆ డబ్బంతా ఆయన దోచుకుని పంచుకున్నారు. ఆ దోచుకుని పంచుకున్న డబ్బుల్లో చాలా డబ్బులు చంద్రబాబు దగ్గర ఉన్నాయి. కాబట్టి ఈసారి ఎన్నికలు వచ్చే సరికే ఏం చేస్తాడు? ఆ డబ్బులోంచి మీలో ప్రతి ఒక్కరికీ ఓటుకు రూ.2వేలు అంటాడు. ఓటుకు రూ.3 వేలు అంటాడు. కొన్ని కొన్ని చోట్ల ఓటుకు రూ.4 వేలు, రూ.5 వేలు అంటాడు. ఇక్కడే మీ అందరికీ చెబుతున్నాను. చంద్రబాబు డబ్బు ఇస్తే వద్దు అనొద్దండి. డబ్బు తీసుకోండి. ఎందుకంటే ఆ డబ్బు మనదే. మనల్ని దోచేసిన డబ్బే అదంతా. కాబట్టి వద్దు అనకండి. ఆ డబ్బు తీసుకోండి. కానీ తీసుకున్న తర్వాత ఓటు వేసే ముందు మాత్రం ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి.

ఎవరి వల్ల మనకు మంచి జరిగింది అన్నది ప్రతి ఒక్కరూ కూడా ఆలోచన చేయండి. ఎవరు అధికారంలో ఉంటే మనకు మంచి జరుగుతుంది? కొనసాగుతుంది అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయమని కోరుతున్నాను. మీ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ కూర్చొని, ఆలోచన చేసి నిర్ణయం తీసుకుని ఆ తర్వతనే ఓటు వేయండి అని కోరుతున్నాను.

మీ జగన్ అధికారంలో ఉంటేనే మళ్లీ ఓ పెంచిన అమ్మ ఒడి, మళ్లీ ఓ చేయూత, మళ్లీ ఓ సున్నా వడ్డీ, మళ్లీ ఇళ్ల స్థలాలు, మళ్లీ ఇల్లు కట్టించే కార్యక్రమం. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఓ కాపు నేస్తం, ఓ ఈబీసీ నేస్తం, మళ్లీ ఓ వాహనమిత్ర, మళ్లీ ఓ నేతన్న నేస్తం, మళ్లీ ఓ మత్స్యకార భరోసా, మళ్లీ ఓ తోడు, చేదోడు, లా నేస్తం.. ఈ పథకాలన్నీ రావాలి అంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే పూర్తి ఫీజులతో విద్యాదీవెన, వసతి దీవెన, నా అక్కచెల్లెమ్మలకు మంచి జరిగిస్తూ ఓ కల్యాణమస్తు, షాదీ తోఫా, రైతన్నలకు మంచి జరుగుతుంది. రైతన్నలకు సున్నా వడ్డీకే పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఏ సీజన్ లో నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోగానే పంట నష్టపరిహారం చెల్లించే ఇన్ పుట్ సబ్సిడీ, రైతన్నలకు పెంచిన పెట్టుబడి సాయంగా రైతు భరోసా. చెయ్యి పట్టుకుని నడిపిస్తున్న ఆర్బీకే వ్యవస్థలు. ఇవన్నీ జరగాలంటే, కొనసాగాలంటే మళ్లీ మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయి. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఒక విస్తరించిన ఆరోగ్యశ్రీ, ఓ ఆరోగ్య ఆసరా, గ్రామంలోనే విలేజ్ క్లినిక్, గ్రామానికే ఫ్యామిలీ డాక్టర్, ఇంటింటికీ ఆరోగ్య సురక్ష.. ఇవన్నీ కూడా మీ జగన్ అధికారంలో ఉంటేనే జరుగుతాయన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని అడుగుతున్నాను. మీ జగన్ అధికారంలో ఉంటేనే ఇంటికే వచ్చే రూ.3 వేల పెన్షన్, మళ్లీ పెంచనున్న పెన్షన్, ఇంటి ముంగిటకే రేషన్, పౌర సేవలన్నీ, పథకాలన్నీ ఇంటికే వచ్చే కార్యక్రమం మళ్లీ మీ జగన్ ముఖ్యమంత్రి అయితేనే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోమని కోరుతున్నాను. ఇవన్నీ కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా నేను చెప్పిన ప్రతి స్కీమూ, పథకం కూడా గతంలో ఎప్పుడూ జరగని విధంగా జరుగుతున్నాయి. ఏ నెలలో ఏ పథకం మీకు వస్తుందన్నది కూడా సంవత్సరం ముందే క్యాలెండర్ ఇచ్చి మరీ ఆ నెల తప్పకుండా ఆ పథకాలన్నీ మీ ఇంటికే, మీ చేతికే, మీ బిడ్డ బటన్ నొక్కడం, నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా నా అక్కచెల్లెమ్మల ఇంటికే ఈరోజు ఈ పథకాలన్నీ వస్తున్నాయంటే ఆలోచన చేయమని అడుగుతున్నాను. గతానికి భిన్నంగా జరుగుతున్న ఈ పాలనను ప్రతి ఒక్కరూ గమనించమని కోరుతున్నాను. మరి మీరంతా కూడా సిద్ధమేనా? అని అడుగుతున్నాను.

**పేదవాడి భవిష్యత్తు మారాలంటే ఫ్యాను గుర్తుపై ఓట్లేసి గెలిపించండి**

వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికే రావాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, అవి ఇంటికే రావాలన్నా, లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా, మన పిల్లలు, మన బడులు బాగుపడాలన్నా, మనవ్యవసాయం, మన హాస్పిటల్లు మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగాలంటే రెండు బటన్లు ఫ్యాను మీద నొక్కాలి.

175కు 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు. సిద్ధమేనా?..

**చోడవరంలో మార్పు చూడండి**

ఈరోజు ఇదే చోడవరంలో కూడా మీకు మార్పు కనిపిస్తుంది. ఈ చోడవరం షుగర్ ఫ్యాక్టరీ గతంలో చంద్రబాబు హయాంలో ఎలా ఉండేది? ఇప్పుడు మీ బిడ్డ వచ్చిన తర్వాత మార్పులేమిటో మీరంతా చూస్తున్నారు కదా. మంచి చేస్తున్న మీ ప్రభుత్వానికి తోడుగా, అండగా ఉంటూ ఫ్యాను గుర్తు మీద రెండు ఓట్లు వేయమని చెప్పి మీ అందరినీ కోరుతున్నాను.

మన గుర్తు ఫ్యాను.. అక్కా మన గుర్తు, అవ్వా మనగుర్తు అవ్వా ఇది. ఇక్కడ అవ్వా బ్లూ చీర కట్టుకున్నఅవ్వా ఫ్యాను. అక్కా మన గుర్తు ఫ్యాను, అవ్వా మన గుర్తు ఫ్యాను. అక్కడున్న అన్నలూ మన గుర్తు ఫ్యాను. తమ్ముళ్లూ మన గుర్తు ఫ్యాను. మంచి చేసిన ఈ ఫ్యాను ఎక్కడుండాలి? ఇంట్లో ఉండాలి. చెడు చేసిన సైకిల్ ఎక్కడుండాలి? ఇంటి బయట ఉండాలి. తాగేసిన టీ గ్లాస్ ఎక్కడుండాలి? సింక్ లో ఉండాలి. అందరూ కూడా గుర్తుపెట్టుకోమని కోరుతూ, ఫ్యాను గుర్తుపై కచ్చితంగా రెండు ఓట్లు వేయాలని కోరుతూ మీ బిడ్డ సెలవు తీసుకుంటున్నాడు. అక్కా మన గుర్తు ఫ్యాను అక్కా. అక్కడ బిల్డింగ్ ల మీద ఉన్న అక్కలూ మన గుర్తు ఫ్యానక్కా. అన్నా ఫ్యాను అన్నా. ఫ్యాను అమ్మా అని తెలియజేస్తూ సీఎం వైయస్.జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

## స్థానికులకు మంగళవారం దర్శన అవకాశాన్ని పునరుద్ధరిస్తా.....

ఆరణి శ్రీనివాసులు

తిరుమల

కొడుకును ఎన్నికల్లో గెలిపించుకునేందుకు తిరుపతి అభివృద్ధి పేరుతో టిటిడి నిధులను ఛైర్మన్ గా కరుణాకర్ రెడ్డి దారిమళ్ళించాడని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. దర్శనాల పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భక్తులను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దర్శన భాగ్యం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తిరుమలలోని బాలాజీ నగర్ లో ఇంటింటి ప్రచారాన్ని జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు నిర్వహించారు. స్థానికులు ఆరణి శ్రీనివాసులకు అడుగడుగునా హారతులు పట్టి ఆయనను ఆశ్వీరదించారు. తెలుగుదేశం..జనసేన, బిజేపి నాయకలు వెంట రాగా ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుమలను అప్రదిష్టపాలు చేశారని అన్నారు. నిబంధలనకు విరుద్ధంగా టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధి పేరుతో ఛైర్మన్ గా ఉన్న కరుణాకర్ రెడ్డి నిధులు మళ్లించారని ఆయన ఆరోపించారు. కమిషన్ డబ్బు...దొంగ ఓట్లతో గెలవాలని కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డీలు చూస్తున్నారని ఆయన విమర్శించారు. ఐదేళ్ళుగా టిటిడి ఎక్స్ అఫిసియో మెంబర్ గా ...ఛైర్మన్ గా ఉంటూ స్థానికులకు దర్శన భాగ్యం కల్పించడంలో కరుణాకర్ రెడ్డి విఫలమైయ్యారని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే తిరుపతి, తిరుమలవాసులకు ప్రతి మంగళవారం దర్శనాన్ని పునరుద్ధరిస్తామని ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నర్శింహ యాదవ్, మందలపు మోహన్ రావు, జేబి శ్రీనివాసు, కోడూరు బాలసుబ్రమణ్యం, వూకా విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ, కందాటి సురేష్, చినబాబు తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజు యాదవ్, సెక్రటరీ శివ షణ్ముగం, రాజు, దేవ, ఆనంద్, ట్యాక్సీ యూనియన్ వైస్ ప్రెస్ డెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సావాలను విజయవంతం చేయండి

### కార్మిక చట్టాలను అమలు చేయాలి

### సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్




జగిత్యాల, జిల్లా లోని పెగడపల్లి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138 వ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు.. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ 4 లేబరు కోడ్ లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు .అలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.

ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలి భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణానికి 10 లక్షలు 5,000 పెన్షన్ చెల్లించాలి.

ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని బీడీ కార్మికులకు కనీస కూలి రేటు పెంచి నెలకు 3000 పెన్షన్ చెల్లించాలి...ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్, ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్, మండల్ నాయకులు ఉప్పులంచ రాము, విలాసాగరం రమేష్, ఆటో యూనియన్ నాయకులు మల్లారపు అంజయ్య, తోడేటి సంజీవ్, భవన నిర్మాణ ఉ పంచాయతీ కార్మికులు అడ్లూరి రాజయ్య, మ్యాక చంద్రయ్య, బొమ్మన శంకరయ్య, కొత్తూరి లచ్చయ్య, బొమ్మన నర్సయ్య అడ్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు..

# సినిమా





## ఆ విషయాలకు దూరంగా ఉన్నాను



సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకోవడానికి హీరోయిన్లు అహర్నిశలు కష్టపడుతూ ఉంటారు. అయితే అవకాశం అనేది ఒకసారి మాత్రమే వస్తుంది కాబట్టి సినిమాల సెలెక్షన్ లో హీరోయిన్లు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలి. ఒక్కసారి స్టార్ డమ్ వచ్చింది అంటే దాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తూ ముందుకెళ్లాలి. ఇక ఇది ఇలా ఉంటే హను రాఘవపూడి దర్శకత్వంలో వచ్చిన 'సీతారామం ' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన 'మృణాల్ ఠాకూర్' వరుస సినిమాలు చేస్తూ ముందుకు దూసుకెళ్తుంది.అయితే సీతారామం సినిమా సక్సెస్ అవ్వడంతో ఆమెకు భారీ ఆఫర్లు అయితే వచ్చాయి. కానీ వాటిలో ఆమె సెలెక్టెడ్ గా సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతుంది. ఇక మొత్తానికైతే ప్రస్తుతం చాలా ఆక్టివ్ గా ఉంటూ తెలుగు సినిమాలలో హీరోయిన్ గా చేస్తోంది. ఇక రీసెంట్ వచ్చిన 'ఫ్యామిలీ స్టార్' సినిమా అనుకున్న మేరకు సక్సెస్ సాధించలేదు. అయినా కూడా ఆమె ఇప్పుడు మరికొన్ని సినిమాల్లో బిజీ అయింది. ఇక రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ లో పాల్గొన్న ఆమె ఇప్పటికే చాలా సినిమాల్లో అవకాశాలను కోల్పోయానని చెప్పింది. ఎందుకంటే వాళ్ళ పేరెంట్స్ కి ముద్దు సీన్లు,రొమాంటిక్ సీన్లు నచ్చవనే ఉద్దేశ్యంతో తను అలాంటి సీన్లు ఉన్న సినిమాలు చేయకూడదని నియమం పెట్టుకుందట. ఎందుకంటే తను అలాంటి సీన్లలో నటిస్తే వాళ్ళ పేరెంట్స్ తనని ఎలా చూస్తారని భయపడేదట. కానీ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ గా ఉన్నప్పుడు ఇవన్నీ వృత్తిలో భాగమే అని తర్వాత తెలుసుకుందట. ఇక దాంతో వాళ్ల పేరెంట్స్ కి అర్థమయ్యే విధంగా చెప్పిందట.

## అంచనాలు పెంచుకుంటున్న రజినీ ఫ్యాన్స్?



జైలర్ మూవీతో తిరిగి సూపర్ ఫాంలోకి వచ్చిన సూపర్ స్టార్రజినీకాంత్ తన తరువాత సినిమా కూలీతో డబుల్ ఎనర్జీతో కనిపిస్తున్నారు. లోకేష్ కనకరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కూలీ మూవీ నుంచి రీసెంట్ గా వచ్చిన టీజర్ చూస్తే రజినీ కాంత్ తో లోకేష్ కనగరాజ్ మరో సూపర్ హిట్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడని అనిపిస్తుంది.లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ తో ముడిపడే ఈ కూలీ సినిమా ఉంటుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది. అయితే లోకేష్సినిమా అనే విషయం పక్కన పెడితే కూలీ సినిమా మీద జైలర్ ఇంపాక్ట్ ఎంతవరకు ఉంటుంది అని సూపర్ స్టార్రజినీకాంత్ ఫ్యాన్స్ ఎగ్జైట్ అవుతున్నారు.ఒక స్టార్ హీరోసినిమా సూపర్ హిట్ పడితే ఆ సినిమాకి సంబంధించి ఇంపాక్ట్ అనేది తరువాత సినిమా మీద ఉంటుంది. జైలర్ మూవీతో నెల్సన్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఆయన్ను ఎలా చూడాలని అనుకుంటున్నారో అలా చూపించాడు. జైలర్ మూవీరజినీకాంత్ ఫ్యాన్స్ ఆకలి తీర్చేసింది. అయితే ఆ తర్వాత కూలీగా వస్తున్న లోకేష్ కనగరాజ్ రజినీ కాంత్ ని డిఫరెంట్ గా చూపించే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది.జైలర్ మూవీతో రజినీ మేనరిజం స్టైల్ మొత్తం వాడేశాడు నెల్సన్.కాబట్టి లోకేష్ చేస్తే ఏదైనా కొత్తగా చేయాల్సి ఉంటుంది. అయితే కూలీ సినిమా టీజర్ చూసిన ఆడియన్స్ ఇది లోకేష్ రెగ్యులర్ కమర్షియల్ సినిమా లాగా ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం రజినీకాంత్ నటిస్తున్న వేటయ్యాన్ ఈ దసరాకి విడుదల కాబోతుంది. ఆ సినిమా తర్వాత లోకేష్ కనగరాజ్ తో చేస్తున్న కూలీ వస్తుంది. కూలీ సినిమా టీజర్ లో జైలర్ రిఫరెన్స్ లు బాగా కనిపిస్తున్నాయి.లోకేష్ ఈ విషయంలో జాగ్రత్త పడకపోతే మాత్రం కూలీ కాదు ఇది జైలర్ 2 సినిమా అని అనుకుంటారు.ఇక కూలీ సినిమా గోల్డ్ మాఫియా బ్యాక్ డ్రాప్ తో భారీ యాక్షన్ సినిమాగా వస్తుందని అర్థమవుతుంది. ఇంకా అంతేకాదు రజినీ ఒకప్పటి డైలాగ్ ని మళ్లీ ఈ మూవీలో పెట్టి సర్ ప్రైజ్ చేశాడు.

## ఆ వయసు వచ్చాకే పెళ్లి చేసుకుంటా



జాతి రత్నాలు సినిమాలో చిట్టి పాత్రలో నటించి అద్భుతమైన విజయాన్ని సూపర్ క్రేజ్ ను సంపాదించుకున్న ఫరియ అబ్దుల్లా తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొంది.అందులో భాగంగా ఈమె పెళ్లి గురించి అనేక ఆసక్తికరమైన విషయాలను చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూ లో భాగంగా ఈ బ్యూటీ మాట్లాడుతూ ... పెళ్లి విషయంలో నాకు కొన్ని ఖచ్చితమైన నిర్ణయాలు ఉన్నాయి. నేను కచ్చితంగా 30 సంవత్సరాలు దాటిన తర్వాతే పెళ్లి చేసుకుందాం అని డిసైడ్ అయ్యాను. అలాగే నేను పెద్దలు కుదిరిచిన పెళ్లి కాకుండా ప్రేమ వివాహం చేసుకుంటాను. ఎందుకు అంటే ప్రేమ ద్వారానే అవతలి వ్యక్తి గురించి అన్ని విషయాలు తెలుసుకోవచ్చు. అలా అయితేనే మన జీవితం ఎంతో ఆనందంగా ఉంటుంది. అందుకే ప్రేమించిన వ్యక్తినే పెళ్లి చేసుకుంటాను అని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది. ఇకపోతే తాజాగా ఈమె అల్లరి నరేష్ హీరో గా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. చాలా సంవత్సరాల తర్వాత అల్లరి నరేష్ నటించిన ఫుల్ లెన్త్ కామెడీ ఎంటర్టైనర్ మూవీ కావడంతో ఈ సినిమాపై తెలుగు సినీ ప్రేమికులు మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఈ మూవీ మే 3 వ తేదీన థియేటర్ లలో విడుదల కానుంది. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రస్తుతం ఈ మూవీ యూనిట్ వరస ఇంటర్వ్యూ లలో , టీవీ షో లలో పాల్గొంటూ ఈ మూవీ ని ప్రమోట్ చేస్తూ వస్తున్నారు. ఇకపోతే ఫరియా కూడా జాతి రత్నాలు మూవీ తర్వాత అనేక సినిమాలలో నటించినప్పటికీ ఏ మూవీ కూడా ఆ స్థాయి విజయాన్ని అందుకోలేదు. దానితో ఈ బ్యూటీ కూడా ఈ సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. మరి ఈ సినిమా ఫెరియా కి ఏ స్థాయి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## 'ప్రియదర్శి' లేటెస్ట్ అప్డేట్



టాలీవుడ్ ఇండస్ట్రీ లో ప్రస్తుతం ప్రియదర్శి ఫుల్ జోష్ లో కెరియర్ నీ ముందుకు సాగిస్తున్నాడు. ఈయన కెరియర్ ప్రారంభంలో ఎన్నో సినిమాల్లో చిన్న చిన్న పాత్రలో నటించి మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు.ఇకపోతే ఈయన ఈ మధ్య కాలంలో సినిమాల్లో ముఖ్య పాత్రాల్లో నటించడం కంటే కూడా హీరోగా ఎక్కువగా నటిస్తూ వస్తున్నాడు. అందులో భాగంగా పోయిన సంవత్సరం ఈయన వేణు దర్శకత్వంలో బలగం అనే సినిమాలో హీరో గా నటించాడు. ఈ మూవీ పెద్దగా అంచనాలు లేకుండా విడుదల అయ్యి బాక్స్ ఆఫీస్ దగ్గర సూపర్ సాలిడ్ విజయాన్ని అందుకుంది. ఈ మూవీ తో హీరో గా ప్రియదర్శి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. దానితో ప్రస్తుతం ఈయన అనేక సినిమాల్లో హీరోగా నటిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితమే ప్రియదర్శి హీరోగా నబా నటేష్ హీరోయిన్ గా డార్లింగ్ అనే మూవీ అనౌన్స్ అయిన విషయం మన అందరికీ తెలిసిందే. ఇక తాజాగా ఈ రోజు ప్రియదర్శి మరో మూవీ కి సంబంధించిన అప్డేట్ కూడా బయటకు వచ్చింది. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వంలో రానా దగ్గుబాటి అలాగే జాన్వీ నారంగ్ కాంబినేషన్ లో ఓ సినిమా చేస్తున్నట్టుగా తాజాగా కన్ఫర్మ్ అయ్యింది. స్పిరిట్ మీడియా ... ఎస్ వి ఏ సి ఎల్ ఎల్ పి వారి సమర్పణలో ఈ మూవీ రూపొందబోతుంది. ఈ మూవీ కి సంబంధించిన మరిన్ని వివరాలు మరికొన్ని రోజుల్లోనే బయటకు వచ్చే అవకాశం ఉంది. ఈ రెండు మూవీ లలో మాత్రమే కాకుండా ప్రియదర్శి ప్రస్తుతం ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ మూవీ లో కూడా హీరో గా నటిస్తున్నాడు. ఇలా ప్రస్తుతం ప్రియదర్శి మూడు సినిమాల్లో హీరో గా నటిస్తూ ఫుల్ బిజీగా కెరియర్ ను ముందుకు సాగిస్తున్నాడు.

## అవి నా జీవితంలో చీకటి రోజులు..!



ఇండియాలో అద్భుతమైన క్రేజ్ కలిగిన హీరోయిన్ లలో ఒకరు అయినటు వంటి ప్రియాంక చోప్రా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈమె ఇప్పటి వరకు ఎన్నో సినిమాలలో హీరోయిన్ గా ఇతర పాత్రలో నటించి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది.అలాగే ఇండియాలో స్టార్ హీరోయిన్ గా కెరియర్ ను కొనసాగిస్తున్న సమయం లోనే ఈమె హాలీవుడ్ ఇండస్ట్రీ వైపు అడుగులు వేసింది.ఇక హాలీవుడ్ లో కూడా ఇప్పటికే ఎన్నో సినిమాలలో నటించి అందులో కొన్ని మూవీ లతో అద్భుతమైన విజయాలను అందుకొని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును సంపాదించుకుంది. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూ లో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో భాగంగా ఈమె హాలీవుడ్ ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన ప్రారంభంలో ఆమె ఎదుర్కొన్న కష్టాలు గురించి , ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి అనే వాటి గురించి క్లియర్ గా చెప్పుకొచ్చింది. తాజా ఇంటర్వ్యూ లో ప్రియాంక చోప్రా మాట్లాడుతూ ... హాలీవుడ్ ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన తొలి దశలో చీకటి రోజులను అనుభవించాను. హాలీవుడ్ ఇండస్ట్రీ కి వెళ్లిన కొత్తలో చాలా భయం వేసింది. నాకు అక్కడ తెలిసిన వారు ఎవరూ లేకపోవడంతో చాలా ఒంటరిగా ఫీల్ అయ్యాను. అది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఇండియాలో నేను స్టార్ హీరోయిన్ అయినా కూడా హాలీవుడ్ లో కెరియర్ను మళ్ళీ మొదటి నుంచి స్టార్ట్ చేయవలసి వచ్చింది. అలాంటి సమయం లోనే నా పనిని నేను చేసుకుంటూ వెళ్లాను చివరగా హాలీవుడ్ లో కూడా సక్సెస్ అయ్యాను అని చెప్పుకొచ్చింది. ఇకపోతే హాలీవుడ్ లో సక్సెస్ అయిన ఈ బ్యూటీ కి ప్రస్తుతం ఇండియన్స్ సినీ పరిశ్రమలో కూడా మంచి క్రేజీ సినిమా అవకాశాలు దక్కుతున్నాయి.

## నేషనల్ క్రష్ వీడియో వైరల్..



యానిమల్ తో మరోసారి నటిగా ప్రశంసలు అందుకుంది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. పుష్ప తో శ్రీవల్లి.. యానిమల్ మూవీతో గీతాంజలి పాత్రలతో సినీ ప్రియులను ఆకట్టుకుంది. ప్రస్తుతం చేతినిండా లతో ఫుల్ బిజీగా ఉంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వస్తున్న పుష్ప 2లో నటిస్తుంది. అలాగే గర్ల్ ఫ్రెండ్, రెయిన్ బో చిత్రాల్లోనూ నటిస్తుంది. ఇవే కాకుండా కుబేర షూటింగ్ లో ఇటీవలే జాయిన్ అయ్యింది రష్మిక. ఓవైపు వరుస లతో క్షణం తీరిక లేకుండా ఉన్న రష్మిక.. అటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం లేటేస్ట్ ఫోటోస్, వీడియోస్, మూవీ అప్డేట్స్ షేర్ చేస్తుంది. అయితే నటనపరంగానే కాకుండా రష్మికలో మరో టాలెంట్ ఉంది. రష్మిక పాత వీడియో ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది. అందులో నేషనల్ క్రష్ ఆమ్లెట్ వేస్తూ కనిపించింది. ఆమ్లెట్ తయారుచేసే విధానాన్ని వివరిస్తానని చెబుతూ వీడియోను ప్రారంభించింది. నువ్వుల నూనె, నెయ్యి, బచ్చలికూర, పుట్టగొడుగులు టెరియాకి సాస్ వంటి సాధారణ పదార్థాలను ఉపయోగించి ఆమ్లెట్ వేసింది. ఆమ్లేట్ ఎలా వేయాలో చెబుతూ వీడియోను షేర్ చేసింది రష్మిక. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరలవుతుండగా.. నేషనల్ క్రష్ వంట చేయడం ఆశ్చర్యంగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్.రష్మిక మందన్న ఆమ్లెట్ రెసిపీ చాలా సులభం. ఒక బాణలిలో నువ్వుల నూనె వేసి, మష్రూమ్, టెరియాకి సాస్‌తో పాటు తరిగిన బచ్చలికూరను జతచేయాలి. మిశ్రమాన్ని రెండు నిమిషాలు ఉడికించాలి. గుడ్డులోని తెల్లసొనను తీసి పక్కనపెట్టాలి. డిచేసిన పాన్‌లో కొంచెం నెయ్యి, గుడ్డు సోన వేసి ఉప్పు, కారం పొడి వేయాలి. కూరగాయల మిశ్రమాన్ని ఆమ్లెట్ మీద వేసి మరో రెండు నిమిషాలు ఉడికించాలి.



# క్రీడలు




## క్వార్టర్స్‌లో పురుషుల, మహిళల టీమ్స్



యువ షట్లర్లతో కూడిన భారత మహిళల , పురుషుల జట్లు థామస్, ఉబెర్ కప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్వార్టర్‌ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకున్నాయి సింగపూర్‌తో జరిగిన పోరులో మన అమ్మాయిలు 4-1తో విజయం సాధించారు.ఆసియా చాంపియన్ అయిన భారత్..తొలి పోరులో 4-1తో కెనడాను చిత్తు చేసిన విషయం విదితమే. సింగపూర్‌తో మొదటి సింగిల్స్‌లో అష్మితా చలిహా ఓడినా..దానిని నుంచి కోలుకున్న భారత్ అద్భుత ప్రదర్శన చేసింది.ఇక.. గ్రూప్ 'ఎ'లో చైనా 3-0తో కెనడాపై నెగ్గిన నేపథ్యంలో..భారత్‌తోపాటు ఆతిథ్య మహిళల జట్టుకూడా రౌండ్-8కు క్వాలిఫై అయింది. రెండు వరుస విజయాలతో ప్రస్తుతం చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో నిలిచింది. సింగపూర్‌తో మొదటి సింగిల్స్ మ్యాచ్‌లో 53వ ర్యాంకర్ చలిహా 15-21, 18-21తో వరల్డ్ నెం. 18 యో జియా మిన్ చేతిలో ఓడింది. అయితే డబుల్స్‌లో..జాతీయ చాంపియన్లు ప్రియ/శ్రుతి 21-15, 21-16తో హెంగ్/జిన్‌పై గెలవడంతో స్కోరు 1-1తో సమమైంది. అనంతరం రెండో సింగిల్స్‌లో ఇషా రాణి 21-13, 21-16తో ఇన్సిరా ఖాన్‌పై నెగ్గి భారత్ ఆధిక్యాన్ని 2-1కి పెంచింది. ఆపై సిమ్రన్/రితిక 21-8, 21-11తో టింగ్/జాన్‌ని చిత్తు చేయడంతో మనోళ్లు 3-1తో తిరుగులేని స్థితిలో నిలిచారు. మూడో సింగిల్స్‌లో అన్మోల్ 21-15, 21-13తో లీని ఓడించడంతో భారత్ ఆధిక్యం మరింత పెరిగింది. ఇక థామస్ కప్‌లో..డిఫెండింగ్ చాంపియన్ భారత పురుషుల జట్టు ఇంగ్లండ్‌ను 5 %-% 0తో చిత్తు చేసి క్వార్టర్స్ లో అడుగుపెట్టింది..

## తిరిగి పుంజుకుంటాం..



200 పరుగులు చేయడం చాలా సులువు, 250ం పరుగులు చేయడం కూడా కష్టతరం కాదని నిరూపించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక్కసారిగా డీలాపడింది. చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 213 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఎస్‌ఆర్‌హెచ్ 134 పరుగులకే ఆలౌటైంది.హోరాహోరీగా ఛేదన సాగుతుందనకుంటే కనీస పోరాట పటిమ కూడా చూపించలేకపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో సన్‌రైజర్స్ 18.5 ఓవర్లలో 134 పరుగులకే కుప్పకూలి 78 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.కాగా, మ్యాచ్ అనంతరం ఎస్‌ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఓటమికి గల కారణాలు వివరించాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడంపై స్పందిస్తూ.. మొదట ఫీల్డింగ్ ఎంచుకోవడం ఓటమికి కారణం కాదని పేర్కొన్నాడు. ఛేజింగ్ చేస్తామని భావించే ఆ నిర్ణయం తీసుకున్నామని, కానీ దురదృష్టవశాత్తు పరాజయాన్ని చవిచూశామని కమిన్స్ అన్నాడు. విజయం సాధించడానికి ఛేదన ఉత్తమ మార్గంగా భావించాం. కానీ దురదృష్టవశాత్తు మంచి ఫలితం రాలేదు. వాళ్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వికెట్ సహకరించింది. మాకు అదే పరిస్థితి ఉంటుదని అనుకున్నాం. ఇక మా బ్యాటింగ్ లైనప్ గురించి సంతోషంగానే ఉన్నాం. ఇవాళ మాత్రమే మేం గెలవలేకపోయాం. ఈ సీజన్‌లో ఇలాంటి ఎన్నో మ్యాచ్‌లను మా బ్యాటింగ్ లైనప్‌లోని ఆటగాళ్లే గెలిపించారు. సీఎస్కే ఇన్నింగ్స్‌లో కూడా మంచు ప్రభావం చూపించింది. ఇది కేవలం రెండు వరుస పరాజయాలు. తిరిగి త్వరగా పుంజుకుంటాం" అని కమిన్స్ అన్నాడు.

## థామస్, ఉబెర్ కప్‌లో భారత్ శుభారంభం



ప్రతిష్ఠాత్మక థామస్, ఉబెర్ కప్‌లలో భారతజట్లు శుభారంభం చేశాయి. థామస్ కప్‌లో భారత పురుషుల జట్టు గ్రూప్-సిలో థాయ్ లాండ్‌పై, ఉబెర్ కప్‌లో మహిళల జట్టు కెనడాపై సునాయాసంగా విజయం సాధించింది. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్-1లో హెచ్‌ఎస్ ప్రణరు రారు 20-22, 14-21తో విదిత్ శరణ్(థారులాండ్) చేతిలో ఓటమిపాలయ్యాడు. ఆ తర్వాత పురుషుల డబుల్స్‌లో చిరాగ్-సాత్విక్ జంట 21-19, 19-21, 21-12తో సుప్రమ్-తీరరస్టకుల్‌పై గెలిచారు. దీంతో స్కోర్ 1-1తో సమమైంది. ఆ తర్వాత సింగిల్స్-2లో లక్ష్యసేన్ 21-12, 19-21, 21-16తో తీరరస్టుకుల్‌పై గెలిచి భారత్‌కు 2-1 ఆధిక్యతను సంపాదించిపెట్టాడు. ఆ తర్వాత పురుషుల డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్-ధ్రువ్ కపిల 21-19, 21-15తో, మూడో సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-9, 21-5తో శరణ్ జస్రీని చిత్తుచేయడంతో భారత్ 4-1తో విజయం సాధించింది. 29న భారత పురుషుల జట్టు ఇంగ్లండ్‌తో, మే 1న ఇండోనేషియాతో తలపడనుంది. ఉబెర్‌కప్‌లోనూ భారత్ సునాయాసంగానే కెనడాను చిత్తుచేసింది. గ్రూప్‌ఎలో భాగంగా జరిగిన మహిళల సింగిల్స్‌లో యువ షట్లర్ అస్మిత చాలీహా 26-24, 24-22తో స్టార్ షట్లర్ మిచ్చెలిని చిత్తుచేసి భారత్‌కు 1-0 ఆధిక్యతలో నిలిపింది. మహిళల డబుల్స్‌లో ప్రియాస్మృతి 21-12, 21-10తో, రెండో సింగిల్స్‌లో ఈషారాణి 21-13, 21-12తో వెన్ యును చిత్తుచేసి భారత్‌కు 3ం ఆధిక్యతలో నిలిపారు. మహిళల రెండో డబుల్స్‌లో సిమ్రన్ సింఘ్లిరితిక 19-21, 15-21తో ఓటమిపాలవ్వగా.. మూడో, చివరి సింగిల్స్‌లో అన్మోల్ కర్బ్ 21-15, 21-11తో ఎలీనా జంగ్‌పై గెలిచి భారత్‌కు 4-1 ఆధిక్యతను చేకూర్చారు. నేడు ఉబెర్ కప్‌లో మహిళల జట్టు సింగపూర్‌తో తలపడనుంది. 30న చైనాతో తలపడనుంది.

## ఈ తప్పులే హైదరాబాద్ ముంచుతున్నాయి..



ఇటీవల ఢిల్లీ జట్టుపై జరిగిన మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు ఏకంగా 266 రన్స్ చేసింది.. ఓపెనర్లు హెడ్ 89, అభిషేక్ శర్మ 48 రన్స్ చేసి అదరగొట్టారు. ఆ మ్యాచ్లో ఘనవిజయం సాధించిన తర్వాత.. బెంగళూరు తో హైదరాబాద్ జట్టు తలపడింది. ఈ మ్యాచ్లో బెంగళూరు ముందుగా బ్యాటింగ్ చేసింది. 206 పరుగులు చేసింది. అనంతరం చేజింగ్ కు దిగిన హైదరాబాద్ జట్టు 177 రన్స్ మాత్రమే చేయగలిగింది. అయితే ఈ ఓటమిని చాలామంది దురదృష్టం కింద లెక్కేశారు..కానీ, చెన్నై జట్టుతో ఆడిన మ్యాచ్లో అయితే దారుణంగా 134 మాత్రమే చేసి హైదరాబాద్ పరువు పోగొట్టుకుంది. ఆదివారం రాత్రి చెన్నై జట్టుతో జరిగిన మ్యాచ్లో.. టాస్ గెలిచినప్పటికీ హైదరాబాద్ ఫీల్డింగ్ ఎంచుకుంది. మైదానాన్ని అంచనా వేయలేక హైదరాబాద్ కెప్టెన్ బౌలింగ్ వైపు మొగ్గు చూపాడు.. 19 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిన చెన్నై.. రెండో వికెట్ కు ఏకంగా 107 రన్స్ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు హైదరాబాద్ బౌలింగ్ ఏ స్థాయిలో ఉందో.. 126 రన్స్ వద్ద చెన్నై రెండో వికెట్ తీసిన హైదరాబాద్.. చెన్నై జట్టు స్కోరు 200 కు చేరుకున్న తర్వాత మూడో వికెట్ పడగొట్టింది. భువనేశ్వర్ కుమార్, కమిన్స్, జయదేవ్ వంటి వారు ఉన్నచోట.. హైదరాబాద్ కేవలం మూడంటే మూడే మాత్రమే వికెట్లు పడగొట్టింది.. 212 పరుగుల లక్ష్యంతో చేజింగ్ కు దిగిన హైదరాబాద్ కేవలం 134 రన్స్ కు ఆల్ అవుట్ అయింది. హెడ్ తేలిపోయాడు. అభిషేక్ శర్మ నిలబడలేకపోయాడు. మార్క్రం సత్తా చూపించలేకపోయాడు. క్లాసెన్ ఇలా వచ్చి అలా వెళ్ళిపోయాడు. ఇక మిగతా వారి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. తెలుగు కుర్రాడు నితీష్ రెడ్డి కూడా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. వాస్తవానికి హైదరాబాద్ ఈ సీజన్లో ముంబై, బెంగళూరు మీద అత్యధిక పరుగులు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే మరో జట్టు కొట్టేందుకు కూడా సాహసించని పరుగులు నమోదు చేసింది. అలాంటి జట్టు వరుస రెండు మ్యాచ్లలో దారుణమైన ఆట తీరు ప్రదర్శించింది. దీనిని బట్టి హైదరాబాద్ ముందుగా బ్యాటింగ్ చేస్తేనే గెలుస్తుంది, భారీ స్కోరు సాధిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెంగళూరు, చెన్నై జట్టుతో జరిగిన మ్యాచ్లలో ఓపెనర్ హెడ్ విఫలమయ్యాడు. అభిషేక్ శర్మ అంతంతమాత్రంగా ఆడాడు.. క్లాసెన్ ఏదో అర్జెంట్ పని ఉందన్నట్టుగా ఇలా వచ్చి అలా వెళ్ళిపోయాడు.. మార్క్రం ఏదో అలా ఆడిపోయాడు.. ఇక మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపించలేదు. దీంతో హైదరాబాద్ ఆటగాళ్ల తీరు పట్ల అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఫోర్ల మోత, సిక్సర్ల వర్షం కురిపించిన ఆటగాళ్లు.. నిర్లక్ష్యపు షాట్లు కొట్టి అవుట్ అవుతుండడం పట్ల నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. ఇలా అయితే జట్టు ప్లే ఆఫ్ వెళ్తుందా? అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్సీబీ ఘన విజయం



గుజరాత్ టైటాన్స్ ను వాళ్ల సొంతగడ్డపైనే 9 వికెట్లతో చిత్తు చేసింది ఆర్సీబీ.. ఆకాశమే హద్దుగా ఆడిన ఆల్‌రౌండర్ విల్ జాక్స్(100 నాటౌట్) సెంచరీతో బెంగళూరును గెలిపించాడు. దాంతో, ఆర్సీబీ ఖాతాలో మూడో విక్టరీ చేరింది. రన్ మెషీన్ విరాట్ కోహ్లీ(70 నాటౌట్) సైతం హాఫ్ సెంచరీతో కదం తొక్కగా 200 పరుగుల లక్ష్యాన్ని15.5 ఓవర్లకే ఛేదించింది. భారీ ఛేదనలో ఓపెనింగ్ జోడీ మళ్లీ విఫలమైంది. పవర్ ప్లేలోనే ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ఓపెనర్ ఫాఫ్ డూప్లెసిస్(24) భారీ షాట్ ఆడి ఔటయ్యాడు. సాయి కిశోర్ ఓవర్లో బౌండరీ వద్ద విజయ్ శంకర్ చేతికి చిక్కాడు. దాంతో, 40 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న విల్ జాక్స్ క్రీజులోకి వచ్చాడు. కోహ్లీ జతగా జాక్స్ ఓ రేంజ్‌లో ఆడాడు. రషీద్ ఖాన్ వేసిన 16వ ఓవర్లో జాక్స్ మరింత రెచ్చిపోయాడు. వరుసగా 6, 6, 4, 6, 6 బాదేసి శతకం పూర్తి చేసుకున్నాడు. దాంతో, ఆర్సీబీ 9 వికెట్లతో గెలుపొందింది. అంతకుముందు సొంత గడ్డపై యువకెరటం సాయి సుదర్శన్(84 నాటౌట్), చిచ్చరపిడుగు షారుఖ్ ఖాన్(58)లు హాఫ్ సెంచరీలతో కదం తొక్కారు. 45 పరుగులకే రెండు వికెట్లు పడినా.. వీళ్లిద్దరూ బౌండరీలతో చెలరేగారు. చివర్లో డేవిడ్ మిల్లర్(26 నాటౌట్) సైతం బ్యాట్ ఝులిపించడంతో గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 200 రన్స్ కొట్టింది. అయితే ఈ లక్ష్యాన్ని 16 ఓవర్ల లోపే ఆర్సీబీ పూర్తి చేసింది.

## రుతురాజ్ గైక్వాడ్ 98



రుతురాజ్ గైక్వాడ్ (98, 54 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. డార్లీ మిచెల్ (52, 32 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) సైతం అర్థ సెంచరీతో రాణించటంతో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. శివం దూబె (39, 20 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు), ఎం.ఎస్ ధోని (5 నాటౌట్, 2 బంతుల్లో 1 ఫోర్) ఆకట్టుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, నటరాజన్, జైదేవ్ ఉనద్కత్ రాణించారు. చెపాక్ పిచ్‌పై టాస్ నెగ్గిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మంచు ప్రభావం ఉండే పిచ్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్లు మెరుగైన ప్రదర్శనే చేశారు. పవర్‌ప్లేలో 50 పరుగులు చేసిన సూపర్‌కింగ్స్ ఆ తర్వాత జోరు కొనసాగించింది. ఓపెనర్ అజింక్య రహానె (9) విఫలమైనా.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (98), డార్లీ మిచెల్ (52) రెండో వికెట్‌కు భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 27 బంతుల్లోనే గైక్వాడ్ అర్థ సెంచరీ సాధించగా.. డార్లీ మిచెల్ సైతం ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 29 బంతుల్లో ఫిఫ్టీ అందుకున్నాడు. శివం దూబె నాలుగు సిక్సర్లతో అలరించగా.. ఆఖర్లో ఎం.ఎస్ ధోని ఓ బౌండరీతో చెపాక్‌కు ఊర్రూతలూగించాడు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది.

లిసీనియర్ సిటిజన్లు, ట్రాన్స్ జెండర్ లకు ఓటర్ అవగాహన కార్యక్రమం.
40% వికలాంగత్వం ఉన్నవారికి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగం.
పోలింగ్ స్టేషన్లో అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు.
పిడబ్ల్యుడి ఓటర్ల కోసం సాక్ష్యం అనే యాప్ ని ప్రవేశపెట్టిన ఎన్నికల సంఘం.
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి ఏప్రిల్ 29 ప్రజ బలం ప్రతినిది: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలోని సీనియర్ సిటిజన్ లు, ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ఈవీఎంలు వివి ప్లాట్ ల ద్వారా ఓటు వేసే విధానంపై ఈ సందర్భంగా వృద్ధులు ట్రాన్స్ జెండర్లు వికలాంగులకు అవగాహన కల్పించారు. 40% వికలాంగత్వం నుండి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులకు ఇంటివద్దని ఓటు హక్కును వినియోగించుకుని సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లో పాటు మెదక్ జిల్లాలోని మెదక్ పార్లమెంటు పరిధిలోకి వచ్చి సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం అన్ని పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ఏర్పాటు రాంపుల ఏర్పాటు తాగునీరు ఇతర మౌలిక వసతుల ఏర్పాటు కల్పించినట్లు తెలిపారు. 80




సంవత్సరాలు పైబడిన నడవలేని స్థితిలో ఉన్న సీనియర్ సిటిజన్లకు ఇంటివద్దని ఓటు హక్కు వినియోగించుకునేలా ఆయా వారి ఆయా పోలింగ్ స్టేషన్లో బిఎల్వోలు నిర్ణయిత ప్రొఫార్మాలు ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించారన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ల కోసం ఎన్నికల సంఘం సాక్ష్యం అనే ఆప్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఓటు హక్కు వినియోగం కోసం దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈనెల 25 నుండి జిల్లాలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు . కంటి చూపు లేని వారు బ్రెయిలీ లిపి ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్లు వికలాంగులు తో అధికారులు ఓటు హక్కు ను తప్పకుండా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు ట్రాన్స్ జెండర్ ల కు ఐడి కార్డులు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జి తివారి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ శాతం పెంచాలని,
ప్రజాస్వామ్య%శీ% ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.
అనంతరం సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్ జెండర్లు,వికలాంగులు, అధికారులు ఓటర్ల తో ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి డబ్ల్యు, ఎస్సీ దెవలప్మెంట్ అధికారి అఖిలేష్ రెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సీనియర్ సిటిజన్లో ట్రాన్స్ఫర్ జెండర్లు వికలాంగులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఎన్నికల సమన్వయకర్తగా రొండా మల్లారెడ్డి నియామకం.



మెదక్ 29 ఏప్రీల్ ప్రాజబలం న్యూస్ :-
మెదక్ పార్లమెంట్ పరిధి నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ లోక్ సభ ఎన్నికల సమన్వయకర్త ( కోఆర్డినేటర్ ) గా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ సేవకుడు, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ రొండా మల్లారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసి నియమించారు. ఈ సందర్భంగా రొండా మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం తన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లు తనను నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు రొండా మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి, మహేష్ కుమార్ గౌడ్ లకు ఆదివారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో అందరి నాయకులను కలుపుకొని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సమిష్టిగా పనిచేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని మల్లారెడ్డి తెలియజేశారు. ఇదిలా ఉండగా
ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఆ పార్టీ అధిష్టానం పావులు కదుపుతోంది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, యువకిశోరం, రాహుల్ గాంధీ ఆదేశాలతో టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీలు అమలు చేస్తామని వాగ్దానం చేశారు. ప్రజలకు ఇచ్చిన ఈ 6 గ్యారంటీ హామీలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేయగా, మరో గ్యారెంటీ అయిన రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కాగా, పార్లమెంటు ఎన్నికల కోడ్ అడ్డువచ్చి రుణమాఫీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ ఆరో గ్యారెంటీ అమలు ఎందుకు ఆగిపోయిందో అనే విషయాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు విడమర్చి చెప్పి, వివరించాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర మొత్తం కాంగ్రెస్ నాయకగణంపై ఉన్నదని ఈ అంశాన్ని ప్రజల్లోకి చొచ్చుకుపోయేలా చేయాలని కాంగ్రెస్ ఢిల్లీ హైకమాండ్ రాష్ట్ర నేతలకు గుర్తు చేసినట్లు సమాచారం. అదేవిధంగా ఈ పార్లమెంట్ ఎన్నికలలో పార్టీలో ఎక్కడ కూడా అంతర్గత విభేదాలకు తావు లేకుండా, ఎన్నికల్లో నాయకులకు, కేడర్ కు సమన్వయ లోపం రాకుండా తెలంగాణ రాష్ట్రం మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు టిపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమన్వయకర్తలను నియమించారు.

## రా రైస్ మిల్లర్లతో సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



రాజన్న సిరిసిల్ల జిల్లా, 29 ఏప్రిల్ 2024, ప్రజాబలం ప్రతినిధి, నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. 2023-24 ఖరీఫ్ సీఎంఆర్ ఎఫ్సీఐ కి ఇవ్వడంపై జిల్లాలోని 68 రా రైస్ మిల్లుల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రా రైస్ మిల్లులకు ఇచ్చిన ధాన్యం వివరాలు తెలియజేస్తూ ఇప్పటిదాకా ఎంత సీఎంఆర్ ఇచ్చారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2023-24 ఖరీఫ్ సీజన్లో ఆయా రా రైస్ మిల్లులకు కలిపి మొత్తం 1,44,571 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇచ్చామని, 96,690 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉందని వెల్లడించారు. ఎఫ్సీఐ నిబంధనల మేరకు నాణ్యతా ప్రమాణాలతో సీఎంఆర్ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇప్పటిదాకా సీఎంఆర్ ఇవ్వని రైస్ మిల్లుల జాబితా తయారు చేయాలని సూచించారు. వారం తరువాత కూడా సీఎంఆర్ ఇవ్వకపోతే వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అయినా మార్పు రాకపోతే ఆయా మిల్లుల బ్లాక్ లిస్ట్ లో పెట్టి సీజ్ చేయాలని పేర్కొన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ



రాజన్న సిరిసిల్ల జిల్లా , 29 ఏప్రిల్ 2024 , ప్రజాబలం ప్రతినిధి జిల్లాలో ఉచితంగా అందించనున్న వేసవి క్రీడా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మే 3వ తేదీ నుంచి జూన్ 3
వ తేదీ వరకు శిక్షణ కొనసాగనుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణ ప్రాంతములో వేసవి క్రీడా శిక్షణ శిబిరములో భాగంగా తేది: మే 03 నుంచి జూన్ 3వ తేదీ దాకా 2024. జిల్లాలో నీ బాల బాలికలకు ఈ క్రింది క్రీడాంశాలలో ఉచితముగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.
ఈ విభాగాల్లో శిక్షణ..
కరాటే, యోగ, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, షటిల్ బాడ్మింటన్, క్రికెట్, బాస్కెట్ బాల్. విలు విద్య (ఆర్చరీ)
కబడ్డీ, అథ్లెటిక్స్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.
ఆయా క్రీడలో ఉదయము 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు అలాగే సాయంత్రం 5.00 గంటల నుంచి 7.00 గంటట వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ( నాన్ రెసిడెన్సియల్) సిరిసిల్ల పట్టణములోని రాజీవ్ నగర్, మినీ స్టేడియంలో కొనసాగుతాయని సూచించారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు 90594 65889, 75692 07411 లో సంప్రదించాలని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్ కోరారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు





ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..
ఉమ్మడి ఆదిలాబాద్ లోక్సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి అత్రం సుగుణ గారి హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.
రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఎన్నికల ప్రచార శంఖారావం పురించారు.
వార్డు నెం 33 భాగ్యనగర్ (రాధాకృష్ణ మందిర్) బంగల్ పేట్,మోతి నగర్ బాగులవాడ,గాయత్రీ నగర్,అస్ర కాలనీ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.పలు వార్డుల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 4 నెలలకే 5 హామీలను అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.కాంగ్రెస్ పార్టీ సాధ్యమైన హామీలనే ఇస్తుందని ,ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని,ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ,విశ్వాసం ఉంచారని అన్నారు.
మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, ఉచిత కరెంటు, 500 కి గ్యాస్ సిలిండర్ విజయవంతంగా అమలు చేస్తున్నాం, రైతులకు రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు రుణమాఫీ అమలు చేసి తీరుతాం,అని తెలిపారు.
అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి రాష్ట్రంలో అధికారంలో కి వచ్చామని ,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ని గెలిపించుకొని,
రాహుల్ గాంధీ ని ప్రధాని గా చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు తో పాటు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్. మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్ ,ఎఎంసీ మాజీ చైర్మన్ చిలుక రమణ ,పట్టణ అధ్యక్షులు నందేడపు చిన్ను,మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కుడుకల గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ తోట నర్సయ్య ,గాంగోని బురాజ్ ,అప్పాల ప్రభాకర్ ,పరంకుశ వంశీ నయన్నగారి మురళి ,మొయిన్,ఆకుల హరీష్ ,నిజాం అన్వర్ ,వాజీద్ ఖాన్ ,ఎస్.పి రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీలకు అండగా నిలుస్తా రఘురాం రెడ్డి




ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా సత్తుపల్లి మైనారిటీ వర్గాలకు అండగా నిలుస్తామని, అధైర్యపడొద్దని కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సత్తుపల్లి లో జరిగిన క్రిస్టియన్ మైనారిటీ అవగాహన సదస్సుకు హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి మాట్లాడుతూ.. బీజే పీ మత విద్వేషాలు రెచ్చగొడుతూ కుల రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. అనంతరం ..భారీ విజయం సాధిస్తారని పాస్టర్లు రఘురాం రెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమ%శీ%లో విద్య, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇవిఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి

### సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 29:

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో లో పోలింగ్ ముగిసిన అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్ల లలో ఇవిఎం స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు. సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి హెూలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ సెగ్మెంట్లు మల్కాజిగిరి,మేడ్చల్, కుత్బుల్లాపూర్ ,కూకట్ పల్లి, ఉప్పల్ ఇవిఎం లను భద్రపరిచేందుకు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూం లను తనిఖీ చేశారు. అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు చేశారు.స్ట్రాంగ్ రూం ల వద్ద నిరంతరం అప్రమత్తంగా వుంటూ, నిఘా ఉంచాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం చుట్టూ పహారా ఉంచాలన్నారు.

ఈ కార్యక్రమంలో కీసర ఎమ్మార్వో అశోక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని కురుమ, యాదవులు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కేంద్ర మంత్రివర్యులు సురేందర్ రెడ్డి తనయుడు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని, వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత కురుమ యాదవుల పై ఉందని డిసిసిబి డైరెక్టర్, జిల్లా అఖిలభారతయాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు

సోమవారం నాడు నెలకొండపల్లి మండల కేంద్రంలో జరిగిన యాదవ కురుమ ముఖ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యాదవ కురుమలకు 1993 వరకు ఎలాంటి గుర్తింపు లేదని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంత్రివర్యులు రఘువీరారెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల సంఘాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, 2006లో గొర్రెల పెంపకం దారులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, రుణాలు మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనాడు మనం కాస్తో కూస్తో ప్రభుత్వాల నుండి గుర్తింపు వచ్చిందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడిందని, గత ప్రభుత్వం గొర్రెల పథకం మొదటి విడతలో లక్షా పాతిక వేల రూపాయలు ఇస్తామని చెప్పి, అధికారులు దళారులు ముఖ్య నాయకులు కలిసి ట్రాన్స్ పోర్ట్ వెహికల్ కి తప్పుడు నెంబర్లు చూపించి ఇవ్వకుండా ఇచ్చామని మోసం చేయడం జరిగిందని, ప్రభుత్వం మారిన తర్వాత ఈ వ్యవహారం బయటపడిందని, ఈ విషయంలో డైరెక్ట రేట్ లోని నలుగురు అధికారులను అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగిందని, కేసు పెండింగ్ లో ఉండటం వలన ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ఇవ్వలేకపోవడం జరిగిందని, మళ్ళీ మనం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మన సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అందుకే కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని గెలిపించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ డైరెక్టర్ మల్లె పోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములుయాదవ్,మండే వెంకటేష్, రవి, శేఖర్, లిక్కి హనుమంతరావు, చిలకల భూషయ్య, మన్నే రవి, మన్నే కోటేశ్వరరావు, మారుతి కోటి, మేకల శ్రీను, రెడ్డి బోయిన నవీన్, ఎర్రబోయిన నరసయ్య చిలకల లింగయ్య, బాలిని శ్రీశైలం పల్లెబోయిన శ్రీనివాస్, మన్నే శ్రీను, మెట్టెల నాగేశ్వరరావు, చిలకల ఎర్రయ్య పేరం నరేష్ చిలకల నగేష్, పరిటాల వలరాజు తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా,జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

### పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జనరల్ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా అన్నారు.



సోమవారం రోజున వీసీ మీటింగ్ హాల్లో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు ధృవ్ భోళా, మనోజ్ అలోస్ లక్రా, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ వివిధ రాజకీయ పార్టీ ల అభ్యర్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్టీ అభ్యర్థులకు ఎన్నికల విధి విధానాలు వివరించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పర్యవేక్షణ చేస్తుంటాయని తెలిపారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. ఎం సి ఎం సి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు.సోషల్ మీడియాలో అభ్యర్థుల రాజకీయ ప్రకటనలు వంటివి సకాలంలో ఆమోదిస్తూ మంజూరు చేయడం జరుగుతుంది. పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ లు ఎన్నికల సంఘం నియమనిబంధనల కు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకొని సమావేశాలు, ర్యాలీలు తీసుకొని నిర్వహించాలన్నారు. . కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ,ముద్రించినట్లు ప్రింటర్ మరియు ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్యం చట్టం ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు.సువిధ యాప్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, రాజకీయ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# మీ బిడ్డను ఆశీర్వదించండి

### పార్టీలకతీతంగా పని చేశా

### గిట్టుబాటు ధర కోసం పార్లమెంట్ లో కొట్లాడా

### నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు

### ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం) నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను మీ వాడిని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే రూ లకు రోజు కూలీగా పని చేసినోడిని మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని, తాను మీ వాడినని, జిల్లా బిడ్డనని పేర్కొన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కోట్లాడి, నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. రైతు బిడ్డను కనుకనే కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు పార్లమెంట్ సాక్షిగా అడ్డుకున్నానని చెప్పారు. వాటిని వెనక్కి తీసుకునేంత వరకు కేంద్రంతో కొట్లాడానని తెలిపారు. రైతుకు కనీస గిట్టుబాటు మద్దతు ధర కోసం పార్లమెంట్ ను స్తంభింపజేసినట్లు తెలిపారు.క్షేత్ర స్థాయిలో గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి

### ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ఓట్ల కోసమే బిజెపి ఎస్సీ వర్గీకరణ డ్రామా

### మాదిగల వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ ను బొంద పెట్టాలి

### కాంగ్రెస్ నేత డాక్టర్ కోటా రాంబాబు

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం) ఖమ్మం జిల్లాలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మాదిగలు మరోసారి నిరూపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి, కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని విమర్శించారు. బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత నివ్వలేదని, రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు. బిజెపి నర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉంటుందని అన్నారు.



మహనీయులు త్యాగాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తాం, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో దళితులు, మాదిగ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ, రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లౌకిక వాదాన్ని మరచి మతపరమైన గొడవలకు దారితీసే బిజెపిని ఓడించి రాహూల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అని గుర్తించి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. వున్న ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యేలుగా వున్నారని రాబోయే ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రామసహాయం కుటుంబం తమ ఆస్తిలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ తమ భూములను పంచిన కుటుంబం అన్నారు. ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు, కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, బొబ్బిల్లపాటి బాబురావు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్, టి.యం.హెచ్.డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ, వైరా నియోజకవర్గ ఇన్చార్జి నంద్రు వెంకన్న మాదిగ, మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య మాదిగ, ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ, రూరల్ మండలం అధ్యక్షుడు జంగం వెంకయ్య మాదిగ, కూసుమంచి మండలం అధ్యక్షులు చిన్న భద్రయ్య మాదిగ, యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ, మేకల రమేష్, రత్నబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ దారులకు నేరుగా డబ్బులు అందజేస్తాం

కౌతాళం పెన్షన్ దారులకు తమ పెన్షన్ కొరకు గ్రామ, వార్డు సచివాలయలకు రావలసిన అవసరం లేదు అని ఎంపీడీవో రఘునాథ గుప్తా తెలియజేశారు. పెన్షన్ చెల్లింపు విధానం ప్రధానంగా రెండు పద్ధతిలో ఉంటుంది. ఒకటి పెన్షన్ దారులకు నేరుగా అకౌంట్ కు పంపించుట, రెండవది అంగవైకల్యం, తీవ్ర ఆరోగ్య సమస్యలు మంచానికే పరిమితమైన మెడికల్ పేషెంట్లు వారికి సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా వారి ఇంటి వద్దకే పెన్షన్ మంజూరు చేయుట అని తెలిపారు.

# రిశికేశ్ నుండి అంతర్జాతీయ యోగ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికేట్ పొందిన శంకరాచార్య




మేడ్చల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి: జవర్ నగర్ వాసి అయిన జర్నలిస్ట్ శంకరాచారి ఉత్తరాఖండ్ రాష్ట్రంలో యోగ నగరిగా పిలువబడే రిశికేశ్ లోని అప్పర్ తపోవన్ లో నెల రోజులపాటు హఠ యోగ, అష్టాంగ విన్యాస యోగ, పతంజలి యోగ విద్యలో సాధనను విజయవంతంగా పూర్తిచేసుకుని అంతర్జాతీయ యోగ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ను పొందారు.

వివరాలలోకి వెళ్తే రిశికేశ్ లో ప్రముఖ యోగ ఆశ్రమమైన రుద్రయోగ్ పీట్ లో ప్రసిద్ధి చెందిన యోగ గురువు గగన్ జైన్ వద్ద హఠ యోగవిద్యను, అనుజ్ ఆచార్య వద్ద అష్టాంగ యోగవిద్య, అజయ్ ఆచార్య వద్దనుండి పతంజలి యోగను నేర్చుకున్నారు. ఇందులో భాగంగా షట్ క్రియలు వివిధ రకాల యోగాసనాలు, ఉజ్జాయిని భస్త్రికాది ప్రాణాయామాలు, బంధనాలు వాటి ప్రయోజనాలు, ధ్యానం, యోగ నిద్ర, సాంఖ్యయోగం, శరీర నిర్మాణ శాస్త్రం మొదలగు అనేక యోగరహస్యాలను అభ్యసించి నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నేను నేర్చుకున్నది అణువంత నేర్చుకోవాల్సింది కొండంత ఉందని, నిత్య విద్యార్థిగా ఉంటూ నేను నేర్చిన యోగ విద్యను పదిమందికి నేర్పుతూ వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని పంచే ప్రయత్నం చేస్తానన్నారు. పరమేశ్వరుడు లోకహితం కోరి హఠ యోగ ను అందించగా, పతంజలి మహర్షి వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసములను మధించి అందులో ఉన్న యోగ సాధనములపై పరిశోధనలు జరిపి దారమున మనులను గూర్చినట్లు యోగమును ఒక్కచోట చేర్చినాడని, అవే ఈ రోజు పతంజలి యోగసుత్రముల పేరిట లోక ప్రసింది చెందినవని తెలియజేశారు. ఈ యోగమును వయోబేధము, తరతమ బేధము లేకుండా ప్రతిఒక్కరూ అను నిత్యం సోమరితనం లేకుండా సాధన చేయడం వలన సంపూర్ణ శారీరక మానసిక ఆరోగ్యం తోపాటు ఆనందాన్ని, ప్రశాంతతను, ఆధ్యాత్మిక ఉన్నతిని పొందవచ్చని తెలిపారు.

# న్యాయశాఖ ఉద్యోగుల కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా రాజేష్ కుమార్.




ఉమ్మడి కరీంనగర్ జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల కో-ఆపరేటివ్ సొసైటీకి ఆదివారం జరిగిన ఎన్నికలలో ఛైర్మన్ గా బి.రాజేష్ కుమార్ , వైస్ చైర్మన్ గా ఎస్.మల్లికార్జున్ గౌడ్, సెక్రెటరీ గా వి. ఏకాంబర రావు , ట్రెజరర్ గాకె. శేఖర్, డైరెక్టర్స్ గా ఏ.నాగరాజు, వి.శ్రవణ్ కుమార్, ఎం.డి .ముక్తార్ హైమద్ ,టీ.రఘువీర్ సింగ్, డి.సుగుణాకర్ లు ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి యం డి మౌలానా తెలిపారు. కొత్త కార్యవర్గానికి కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# మణికొండ మున్సిపాలిటీ కార్యకర్తలకు ఎన్నికల దశ దిశ నిర్దేశం:



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 29 ఎప్రిల్ 2024: పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు బుద్దోల్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహ పరుస్తూ బూత్ లెవెల్ కమిటీ మెంబెర్స్ లిస్ట్ లు తయారు చేసి ఇవ్వాలనీ దశ దిశ నిర్దేశించిన స్థానిక శాసన సభ్యుడు ప్రకాశ్ గౌడ్, రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి పురుషోత్తం, మాజీ ఎమ్.పీ.పీ తలారి మల్లేశ్ ముదిరాజ్, మణికొండ మున్సిపాలిటీ బీ.ఆర్.ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, మణికొండ ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తది తరులు, బీ.ఆర్.ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి బడుగు బలహీనర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం మణికొండ బీ.ఆర్.ఎస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పార్టీ తరపున ప్రజలందరికీ చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి సవివరముగ తెలియ పరుస్తూ, సమిష్టిగా పనిచేస్తూ రాబోయే ఎన్నికల రోజైన మే నెల 13న కార్ గుర్తుకు ఓటు వేయించి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించడానికి ముందంజలో ఉండాలని సమావేశంలో తీర్మానించడమైనది.



# న్యాయమూర్తులకు వెల్కమ్ - వీడ్కోలు.



కరీంనగర్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం అరుణ హైదరాబాద్ కు బదిలీ అయిన సందర్భంగా ఆమెకు వీడ్కోలు, కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ కు స్వాగత కార్యక్రమాన్ని సోమవారం కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ఆవరణలోని మీడియేషన్ భవన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి బి ప్రతిమ ముఖ్య అతిథిగా హాజరై నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ భార్య భర్తల విడాకుల కేసులలో జడ్జి అరుణ చూపిన చొరవను ఆమె కొనియాడారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జడ్జి వెంకటేష్ కేసుల పరిష్కారంలో ఎక్కువ చొరవ చూపాలని తెలిపారు. బదిలీపై వెళ్తున్న జడ్జి అరుణ మాట్లాడుతూ ఇక్కడి న్యాయవాదులు, జిల్లా జడ్జి ఇతర న్యాయమూర్తుల సహకారం మర్చిపోలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు జడ్జి అరుణ కేసుల విచారణలో చూపిన చొరవ ,జూనియర్ న్యాయవాదులకు ఆమె అందించిన సహకారం గూర్చి వివరించారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘువీర్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు జడ్జి వెంకటేష్ కు స్వాగతం పలుకుతు సన్మానం చేయగా, జడ్జి అరుణను ఘనంగా శాలువ మెమంటోలతో సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.



# అవినీతి, అక్రమాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి మంత్రివర్యులు కొండా సురేఖ

ఎన్నికల ప్రచారంలో భాగంగా

కొడకండ్లలో ముఖ్యకార్యకర్తల సమావేశం

## పథకాలే గెలిపిస్తాయి

## నీలం మధుముదిరాజ్



సంగారెడ్డి ఏప్రిల్ 29 ప్రజ బలం ప్రతినిది: దేశంలో, రాష్ట్రంలో గత పాలకుల అవినీతి అక్రమాలు, మోసాలను ఎండగట్టి, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్లలో ముఖ్యకార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మాట్లాడుతూ.. గత పాలకులు ఎన్నెన్ని దౌర్జన్యాలు, అక్రమాలు చేశారు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. ఆయా వాటిని గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలియపరచాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రభుత్వ పథకాల గురించి కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఇండియా కూటమి ఏర్పాటయితే రాహుల్ గాంధీ తుక్కుగూడ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నెరవేరుస్తారని,వాటిని కూడా ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో మోసపూరిత హామీలతో వస్తున్న వారి గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా దేశంలో మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు వల్ల యువతకు జరిగే నష్టాన్ని వివరించాలని ఈ సందర్భంగా సూచించారు. పేదింటి బిడ్డ అయినా నీలం మదును భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట ఇన్చార్జి పూజల హరికృష్ణ, మెదక్ డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ మాజీ పౌసింగ్ కార్పోరేషన్ భూ%శీ%రెడ్డి , యువజన కాంగ్రెస్ నేత ఆంక్ష, హరికిషన్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పథకాలే.. గెలిపిస్తాయి. ఎంపీ అభ్యర్థి నీలం మధు



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలే తనను గెలిపిస్తాయని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గజ్వేల్ నియోజకవర్గం కొడకండ్లలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నీలం మధు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలను గడపగడపకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కార్యకర్తలకు సూచించారు. అలాగే అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా యువతను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు ముందుకెళ్లి వారిని చైతన్య పర్చాలన్నారు. ఎన్నికలలో గెలిపించేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని నీలం మధు సూచించారు.

# జన జాతర సభ'కు భారీ బందోబస్తు

- సీఎం రేవంత్ పర్యటన నేపథ్యంలో హై అలర్ట్.
- పీవీఆర్ గార్డెన్స్‌లో సిబ్బందికి పోలీస్ అధికారుల సూచనలు



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 30 మంగళవారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కాంగ్రెస్ 'జన జాతర సభ' జరగనుంది. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో సభ నిర్వహణకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పోలీస్ అధికారులు తెలిపారు. అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, అడిషనల్ డీసీపీ ఆర్మ్‌డ్ రిజర్వ్ అకున్ కుమార్, ఏసీపీలు శ్రీనివాస్ జి, సుందర్ రావు..జమ్మికుంట పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ పోలీస్ సిబ్బందికి సభ నిర్వహణపై తగు సూచనలు చేశారు. బందోబస్తు జాగ్రత్తలు తెలిపారు. సుమారు 300 మందితో సభకు బందోబస్తు నిర్వహిస్తున్నట్టు అధికారులు స్పష్టం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com